# తెలంగాణ పెవిలియన్

## దావోస్‌లో ప్రత్యేక ఆకర్షణగా



తెలంగాణ మీన్స్ బిజినెస్' అనే థీమ్‌తో ఏర్పాటు

దావోస్, జనవరి22 : ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సులో ఈసారి తెలంగాణ పెవిలియన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గతానికి భిన్నంగా ఈసారి ఇండియన్ గ్యాలరీలోనే అన్ని రాష్ట్రాలకు ప్రత్యేక పెవిలియన్ కేటాయించారు. 'తెలంగాణ మీన్స్ బిజినెస్' అనే థీమ్‌తో ఏర్పాటు చేసిన తెలంగాణ పెవిలియన్ దేశ విదేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలను, నిపుణులను ఆకట్టుకుంది. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో పాటు అందుబాటులో ఉన్న నైపుణ్య వనరులు, తెలంగాణకు ఉన్న అనుకూలతలను చాటిచెప్పేలా ఈ పెవిలియన్‌ను అందంగా తీర్చిదిద్దారు. తెలంగాణలో నైపుణ్యాలకు కొదవ లేదంటూ రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్‌కు ఇచ్చిన ప్రాధాన్యాన్ని చాటుకుంది. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో దేశంలోనే మొట్ట మొదటగా యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

3వ పేజీలో...



2వ పేజీలో...

## జన్మతః పౌరసత్వం రద్దు వ్యవహారం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారం చేపట్టిన మొదటిరోజే పలు కీలక ఉత్తర్వులు జారీచేశారు.

-ట్రంప్ నిర్ణయంపై పలు రాష్ట్రాలు వ్యతిరేకం

-ఉమ్మడిగా కోర్టుల్లో సవాల్ చేసిన 22 రష్ట్రాలు



-బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలపై కన్నెత్తి చూసినా ఊరుకోం

-60 లక్షలు మంది సైనికులు ఉన్నా పార్టీ బీఆర్ఎస్

## దాడి చేసే దరిద్ర్యపు సంస్కృతి కాంగ్రెస్‌ది

2వ పేజీలో...

## కర్ణాటకలో రోడ్డు ప్రమాదం



2వ పేజీలో...

## అక్రమ కట్టడాల కూల్చివేత

### అడ్డుకున్న ఎమ్మెల్యే దానం నాగేందర్

చింతల్ బస్తిలో పలు నిర్మాణాలను అక్రమాలుగా జీహెచ్‌ఎంసీ గుర్తించింది.

6వ పేజీలో...



## నేటితో బేటీ బచావో, బేటీ పడావోకు పదేళ్లు

-ట్విటర్ వేదికగా భావోద్వేగానికి లోనైన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, జనవరి22 : ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించిన 'బేటీ బచావో, బేటీ పఢావో' కార్యక్రమం నేటితో పదేళ్లు పూర్తి చేసుకుంది. ఈ విషయాన్ని గుర్తు చేస్తూ ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం సోషల్ మీడియా వేదికగా కృతజ్ఞతలు తెలిపారు.



బీజేపీని ఇరుకున పెట్టేందుకు ప్లాన్

## ఏడు పాయింట్లతో ఆప్ మేనిఫెస్టో

2వ పేజీలో...



2వ పేజీలో...

## అప్పుడు ఐటి..ఇప్పుడు ఎఐ

-కమర్షియల్ సెంటర్ల ఏర్పాటుకు అనుకూలం

-పారిశ్రామిక క్లస్టర్లలో మౌలిక సదుపాయాలకు కృషి

-టెమాసెక్ హోల్డింగ్స్ ఇనిషియేటివ్ హెడ్ రవి లాంబాతో లోకేశ్ చర్చలు



3వ పేజీలో...

## వైజాగ్, తిరుపతి నగరాల్లో డాటా సెంటర్లు

-దావోస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పెట్టుబడులను ఆహ్వానించిన రేవంత్



## రవాణా రంగంలో పెట్టుబడులకు అవకాశం

4వ పేజీలో...

## ఇంకెన్నాళ్లు ఇలా దరఖాస్తుల జాతర



6వ పేజీలో...

దరఖాస్తుల పేరుతో ప్రజల ఉసురు ఎందుకు పోసుకుంటున్నారు? ప్రజల డబ్బులు ఎందుకు వృధా చేస్తున్నారని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు ప్రశ్నించారు.

-ఎన్నిసార్లు ప్రజలు దరఖాస్తు చేసుకోవాలి

-ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

దిశగా కఠినంగా వ్యవహరిస్తున్నారు. అందులో జన్మతః వచ్చే పౌరసత్వం రద్దు కూడా ఒకటి. దీనిపై డెమోక్రటిక్ పార్టీ నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. వారి పాలనలో ఉన్న 22 రాష్ట్రాలు ఈ నిర్ణయాన్ని న్యాయ స్థానాల్లో సవాల్ చేశాయి. 22 రాష్ట్రాలు కలిసి రెండు వేర్వేరు వ్యాజ్యాలు దాఖలు చేశాయి. అధ్యక్షుడి నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని కాలిఫోర్నియా అటార్నీ జనరల్ వెల్లడించారు. ఈ ఉత్తర్వులు అమల్లోకి రాకుండా వెంటనే నిలిపివేయాలని తమ వ్యాజ్యంలో కోర్టును కోరారు. సరైన పత్రాల్లేకుండా అమెరికాలో నివసిస్తున్న వారు దాదాపు 1.40 కోట్లమంది ఉంటారని అంచనా. వీరిలో భారతీయుల సంఖ్య సుమారు 7.25 లక్షలు. మెక్సికో,



సాల్వెడార్ ప్రజల తర్వాత ఎక్కువగా ఉన్నది మన వారే. ఎన్నికల ప్రచారం నుంచి ఇలాంటివారి విషయంలో పదేపదే తన వైఖరిని ట్రంప్ వెల్లడించారు. బాధ్యతలు చేపట్టాక స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. వలస వచ్చిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా పౌరసత్వాన్ని అందించే చట్టాన్ని ట్రంప్ రద్దు చేశారు. ఆ దేశ రాజ్యాంగంలో 14వ సవరణ ప్రకారం పిల్లలకు ఈ హక్కు సంక్రమిస్తుంది. దీనిపై ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. ఆ దేశ జనాభాలో సుమారు 50 లక్షల (1.47 శాతం) మంది భారతీయులున్నారు. వీరిలో మూడోవంతు మంది అమెరికాలో పుట్టినవారే. మిగిలిన వారంతా వలసదారులు. న్యాయపరంగా ఎలాంటి అవరోధం లేకపోతే.. సంతకం చేసిన 30 రోజుల్లో ఈ ఉత్తర్వు అమల్లోకి వస్తుంది.

## -సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ దిగ్భ్రాంతి



అమరావతి, యదార్ధవాది ప్రతినిధి, జనవరి22: కర్ణాటకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏపీకి చెందిన నలుగురు వేదశాల విద్యార్థులు, ఓ డ్రైవర్ మృతిచెందారు. ఈ ప్రమాదంలో దావోస్‌లో ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ స్పందించారు. విషాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 'కర్ణాటకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మంత్రాలయం వేద పాఠశాల ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన వార్త తీవ్ర ఆవేదనను కలిగించింది. హంపికి వెళ్తూ పొరుగు రాష్ట్రంలో వారి వాహనం ప్రమాదానికి గురైంది. బాధితులకు అవసరమైన వైద్య సాయం అందేలా చూడాలని సీఎం చంద్రబాబు అధికారులను అదేశించారు. వేద విద్యార్థుల అకాల మరణంతో వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వేద విద్యార్థులతో పాటు డ్రైవర్ కుటుంబాన్ని కూడా కూటమి ప్రభుత్వం తరఫున ఆదుకుంటాం అని భరోసా ఇచ్చారు. కర్ణాటకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కర్నూలు జిల్లా మంత్రాలయం వేదపాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు, డ్రైవర్ మృతి చెందడంతో ఏపీ విద్య, ఐటీశాఖల మంత్రి నారా తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. కర్ణాటకలోని హంపి పర్యటనకు వెళ్తున్న వారి వాహనం సింధనూరు సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురై వేద పాఠశాల విద్యార్థులు మరణించడం బాధాకరం అన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారుల్ని ఆయన ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానభూతి తెలిపారు.

# దాడి చేసే దరిద్ర్యపు సంస్కృతి కాంగ్రెస్‌ది

మొదటిపేజీ తరువాయి...



నల్లగొండ, యదార్థవాది ప్రతినిధి, జనవరి22 : బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలపై కన్నెత్తి చూసినా ఊరుకునే ప్రసక్తే లేదని బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న కల్వకుంట్ల కవిత 60 లక్షల మంది సైనికులు ఉన్న కుటుంబం తమ బీఆర్ఎస్ పార్టీ అని, తమ పార్టీ కార్యాలయాలపై, ఇళ్లపై దాడులుకు భయపడే ప్రసక్తే లేదన్నారు. తమ పార్టీ కార్యకర్తలు తలుచుకుంటే తెలంగాణలో కాంగ్రెస్ నాయకులు తిరిగే పరిస్థితి కూడా ఉండదని హెచ్చరించారు. ఖబర్దార్ కాంగ్రెస్ నాయకులారా.. జాగ్రత్తగా ఉండండి, ఇంకోసారి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వైపు కన్నెత్తి చూసినా పార్టీ కార్యకర్తలు ఊరుకోరు అంటూ కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. రౌడీ మూకలతో ఇతరుల పార్టీ కార్యాలయాలపై దాడి చేసే దరిద్రపు సంస్కృతి తమది కాదని చెప్పారు. మూసీ మురికిమయం కావడానికి కారకులు ఎవరో ప్రజలు ఇప్పటికైనా గుర్తించాలని కవిత చెప్పారు. రాష్ట్రాన్ని 60ఏళ్లు పాలించిన పారిశ్రామిక వ్యర్థాలు మూసీలో కలుస్తుంటే కాంగ్రెస్ ఏం చేసిందని ప్రశ్నించారు. హైదరాబాద్ కు దగ్గర్లో ఉన్న కొండపోచమ్మ సాగర్ ను వదిలేసి దూరంగా ఉన్న మల్లన్న సాగర్ నుంచి మూసీ - గోదావరి అనుసంధానం చేస్తామని ప్రభుత్వం అనడం సరికాదన్నారు. మూసీని కాంగ్రెస్ నాయకులు ఏటీఎంగా మార్చుకోవాలని చూస్తున్నారని కవిత ఆరోపించారు. కాంట్రాక్టర్ల కోసమే ప్రభుత్వం ఈ ప్రాజెక్టును చేపడుతోందన్నారు. అందులో భాగంగానే అనుసంధాన ప్రాజెక్టు వ్యయాన్ని రూ.7,500 కోట్లకు పెంచారని, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. కొండపోచమ్మ నుంచి మూసీ అనుసంధానం చేసే ఆస్కారం ఉన్నప్పటికీ ఈ కొత్త ప్రాజెక్టు ఎందుకని అడిగారు. ఈ విషయంపై నల్లగొండ జిల్లాకు చెందిన ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మూసీలో మురుగునీటి శుద్ధి కోసం 31 ఎస్టీపీలను కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్న కవిత.. మూసీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు అప్పట్లోనే ప్రణాళికలు రూపొందించారని గుర్తు చేసుకున్నారు. మూసీ ప్రక్షాళన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలపైకి ఇళ్లపైకి బుల్డోజర్లను పంపి, కూల్చివేస్తోందని కవిత ఆరోపించారు. మూసీ ప్రక్షాళనకు అయ్యే వ్యయాన్ని మొదట్లో రూ.50 వేల కోట్లు అని, ఆ తర్వాత రూ. 1లక్ష కోట్లు, మరోసారి లక్షన్నర కోట్లు అని సీఎం చెబుతూ.. మూసీని ఏటీఎంగా మార్చుకొని ఆ డబ్బును ఢిల్లీకి పంపించే ప్రణాళిక చేస్తున్నారని చెప్పారు. మరోపక్క యాదాద్రిలో కేసీఆర్ మొదలుపెట్టిన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పూర్తి చేయాలన్న కవిత.. యాదాద్రి వైభవాన్ని ప్రభుత్వం కాపాడాలని కోరారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి కేసీఆర్ ఎంతగానో కృషి చేశారని, అందులో భాగంగానే మిషన్ భగీరథ పథకం కింద ఇంటింటికి తాగునీరు సరఫరా చేశారని చెప్పారు. ఫ్లోరైడ్ ని నిర్మూలించిన ఘనత కేసీఆర్ దేనని, ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఒక్క వాటర్ ప్లాంట్ పెట్టిన పాపాన కూడా పోలేదని ఆరోపించారు.

# ఏపీ మాజీ మంత్రిపై కేసు నమోదు

అమరావతి, యదార్థవాది ప్రతినిధి, జనవరి22 : ఏపీ మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డిపై కేసు నమోదైంది. కావలి ప్రభుత్వ ఆసుపత్రిలో పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని కావలి వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు రావడంతో కాకాణిపై కేసు నమోదు చేశారు. కొన్ని రోజుల కిందట బోగోలు మండలం కోళ్లదిన్నెలో మాజీ మంత్రి కాకాణి అనుచిత వ్యాఖ్యలు చేశారని ప్రసన్న ఫిర్యాదు చేశారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఏపీలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల తేదీలు విడుదల

అమరావతి, యదార్థవాది ప్రతినిధి, జనవరి22 : ఏపీలో గ్రూప్-1 ఉద్యోగాల నియామకం కోసం మెయిన్స్ పరీక్షల తేదీలను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. మే 3 నుంచి 9వ తేదీ వరకు ఎగ్జామ్స్ నిర్వహించనుంది. ప్రిలిమ్స్‌లో 4,496 మంది అభ్యర్థులు అర్హత సాధించగా వారిలో 1:50 చొప్పున అభ్యర్థులను మెయిన్స్‌కి ఎంపిక చేసింది. 2023 డిసెంబర్?లో అప్పటి వైసీపీ ప్రభుత్వం 89 గ్రూప్?-1 ఉద్యోగాల నియామకానికి నోటిఫికేషన్ ఇచ్చింది. 2024 మార్చి 17న ప్రిలిమ్స్ ఎగ్జామ్స్‌ను నిర్వహించింది. వైసీపీ సర్కార్ ఎన్నికల సమయంలో హడావుడిగా ప్రిలిమ్స్ నిర్వహించడం వల్ల తాము తీవ్రంగా నష్టపోయామని, మెయిన్స్ పరీక్ష రాసేందుకు తగిన గడువును ఇవ్వాలని కమిషన్‌ను పలువురు అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, అమలాపురంలో మెయిన్స్ పరీక్షల కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు.

# నేటితో బేటీ బచావో, బేటీ పఢావోకు పదేళ్లు

మొదటిపేజీ తరువాయి...



న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, జనవరి22 : ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించిన 'బేటీ బచావో, బేటీ పఢావో' కార్యక్రమం నేటితో పదేళ్లు పూర్తి చేసుకుంది. ఈ విషయాన్ని గుర్తు చేస్తూ ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం సోషల్ మీడియా వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. 'నేటితో బేటీ బచావో, బేటీ పఢావో ఉద్యమానికి పదేళ్లు పూర్తవుతాయి. గత దశాబ్ద కాలంలో ఇది ఒక కీలక పరివర్తన, ప్రజల-ఆధారిత చొరవగా మారింది. అన్ని వర్గాల భాగస్వామ్యాన్ని పొందిందని' ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. లింగ అడ్డంకులు, పక్షపాతాలను అధిగమించడంపై ఈ ఉద్యమం దృష్టి సారించిందని, ఆడపిల్లలకు విద్య, అవకాశాలు ఉండేలా చూసేందుకు ఈ కార్యక్రమం మార్గం సుగమం చేసిందని ప్రధాని మోదీ అన్నారు. ఆడ పిల్లల లింగ నిష్పత్తులను సమతుల్యం చేయడం కోసం ప్రజలతోపాటు వివిధ కమ్యూనిటీ సంస్థలు చేపట్టిన ప్రయత్నాలకు, అంకిత భావానికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం పిల్లల లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న జిల్లాలు గణనీయమైన మెరుగుదలను సాధించాయని, అవగాహన ప్రచారాలు లింగ సమానత్వం, ప్రాముఖ్యతను తెలియజేయడంలో హితోధికంగా తోడ్పడ్డాయన్నారు. దేశంలోని మహిళల హక్కులను కాపాడేందుకు, వారి విద్యకు భరోసా కల్పించేందుకు ఈ ఉద్యమాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. 'ఈ ఉద్యమాన్ని కింది స్థాయి నుంచి ఉధృతం చేసిన భాగస్వాములందరినీ అభినందిస్తున్నానన్నారు. మన కుమార్తెల హక్కులను పరిరక్షించడాన్ని కొనసాగిద్దాం, వారి విద్యను నిర్ధారిద్దాం. కలిసికట్టుగా వారి కోసం ఎటువంటి వివక్ష లేకుండా అభివృద్ధి చెందగల సమాజాన్ని సృష్టిద్దాం. రాబోయే రోజుల్లో మన దేశ కుమార్తెలకు గొప్ప పురోగతిని, అవకాశాలను వస్తాయ్' అని మోదీ అన్నారు.

# ఏడు పాయింట్లతో ఆప్ మేనిఫెస్టో

మొదటిపేజీ తరువాయి...




న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, జనవరి22 : ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆయా పార్టీలు ఓటర్లను ఆకట్టుకునే పనిలో పడుతున్నాయి. ఈసారి అధికార ఆప్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య గట్టి పోటీ నెలకొంటోంది. పేద, మధ్య తరగతి ప్రజలను తమ వైపునకు తిప్పుకునేలా ఆయా రాజకీయ పార్టీలు ఎన్నికల హామీలను గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను రిలీజ్ చేశారు. మధ్య తరగతి ప్రజలను ఆకట్టుకునే ఏడు అంశాలను ఈ మేనిఫెస్టోలో పెంచుపర్చారు. ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టే కేంద్ర వార్షిక బడ్జెట్‌లో మధ్య తరగతి ప్రజలకు మేలు చేసేలా ఉండాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లతో బీజేపీని ఆప్ కేంద్ర ప్రభుత్వం ముందుంచిన ఏడు డిమాండ్లు ఇవే..కేంద్ర బడ్జెట్‌లో ఎడ్యుకేషన్ కేటాయింపులను 2 శాతం నుంచి 10 శాతానికి పెంచాలి. ప్రైవేట్ స్కూల్ ఫీజులపై ప్రభుత్వ నియంత్రణలో ఉండేలా చర్యలు తీసుకోవాలి. ఉన్నత విద్య చదివే వారికి సబ్సిడీలు, స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలి. హెల్త్ బడ్జెట్‌ను 10 శాతానికి పెంచాలి. అలాగే ఆరోగ్య బీమా ప్రీమియం చెల్లింపులపై పన్ను రద్దు చేయాలి. ఆదాయ పన్ను మినహాయింపు పరిమితిని ప్రస్తుత రూ.7 లక్షల నుంచి 10 లక్షలకు పెంచాలి. నిత్యావసర సరకులపై జీఎస్టీని ఎత్తివేయాలి. సీనియర్ సిటిజన్లకు బలమైన రిటైర్మెంట్ ప్లాన్, పెన్షన్ స్కీమ్స్ తీసుకురాలి. దేశ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో సీనియర్ సిటిజన్లకు ఉచిత వైద్య సదుపాయాన్ని కల్పించాలి. దేశ వ్యాప్తంగా రైలు ప్రయాణ టికెట్లలో సీనియర్ సిటిజన్లకు 50 శాతం రాయితీ కల్పించాలి. పన్నుల ద్వారా వచ్చే సొమ్మును విద్యతో పాటు ద్రవ్యోల్బణం నుంచి మధ్యతరగతి వారిని కాపాడేందుకు తాము వినియోగిస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ ఛార్జీలు, నీటి ఛార్జీలను తగ్గించడంతో పాటు ప్రభుత్వ ఆస్పత్రుల్లో వసతులను పెంచినట్లు గుర్తుచేశారు. ఆమ్ మేనిఫెస్టో విడుదల కార్యక్రమంలో ఢిల్లీ సీఎం అతిషి సైతం పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఢిల్లీలో బీజేపీ నేతలు రౌడీయిజం చేస్తున్నారంటూ అతిషి ఫైర్ అయ్యారు. ఇదిలా ఉండగా ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో ఫిబ్రవరి 5న పోలింగ్ నిర్వహించనున్నారు. 70 స్థానాల్లో మొత్తం 699 మంది అభ్యర్థులు బరిలో నిలుస్తున్నారు. గత ఎన్నికలతో పోలిస్తే ఈ సారి అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలుస్తున్న అభ్యర్థుల సంఖ్య పెరిగింది. అర్వింద్ కేజ్రీవాల్ పోటీ చేస్తున్న న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మొత్తం 23 మంది అభ్యర్థులు బరిలో నిలుస్తున్నారు. ఇక్కడి నుంచి బీజేపీ అభ్యర్థి పర్వేశ్ వర్మ, కాంగ్రెస్ అభ్యర్థి సందీప్ దీక్షిత్ పోటీ చేస్తున్నారు.

# అప్పుడు ఐటె...ఇప్పుడు ఎఐ



-ఏఐ యూనివర్సిటీలో భాగస్వాములు కండి

-బిల్‌గేట్స్‌ను కోరిన సిఎం చంద్రబాబు

-ఎఐ ఆధారిత అభివృద్ధిపై ఇద్దరు చర్చలు

మొదటిపేజీ తరువాయి...

దావోస్, జనవరి22 : గేట్స్ ఫౌండేషన్ కార్యకలాపాలకు ఏపీని గేట్‌వేగా నిలపాలని ఏపీ సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు దావోస్ పర్యటన కొనసాగుతోంది. పర్యటనలో భాగంగా మైక్రోసాఫ్ట్ మాజీ సీఈవో బిల్‌గేట్స్‌తో చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ భేటీ అయ్యారు. శరవేగంగా అభివృద్ధి చెందుతోన్న ఏపీలో ఐటీ అభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని సీఎం కోరారు. ఏపీలో ఏర్పాటు చేయబోతున్న వరల్డ్ క్లాస్ ఏఐ యూనివర్సిటీ సలహామండలిలో భాగస్వాములు కావాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో సీఎంగా ఉన్నప్పుడు మైక్రో సాఫ్ట్ పెట్టడంతో హైదరాబాద్ రూపురేఖలు మారిపోయా యని చంద్రబాబు గుర్తు చేశారు. దక్షిణ భారత్‌లో గేట్స్ ఫౌండేషన్ కార్యకలాపాలకు ఏపీని గేట్‌వేగా నిలపాలని లోకేశ్ కోరారు. శరవేగంగా అభివృద్ధి చెందుతోన్న ఏపీలో ఐటీ అభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఏపీలో ఏర్పాటు చేయబోతున్న వరల్డ్ క్లాస్ ఏఐ యూనివర్సిటీ సలహామండలిలో భాగస్వాములు కావాలని కోరారు. సీఈవో హెల్త్ ఇన్నొవేషన్, డయాగ్నస్టిక్స్ ఏర్పాటుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆఫ్రికా తరహాలో హెల్త్ డ్యాష్‌బోర్డ్‌ల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. బిల్‌గేట్స్ సలహాలు రాష్ట్ర ఐటీ అభివృద్ధికి దోహదపడతాయన్నారు. చాలాకాలం తర్వాత చంద్రబాబును కలవడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా బిల్‌గేట్స్ అన్నారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై సహచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. బిల్‌గేట్స్‌తో భేటీపై సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. '1995లో ఐటీ, 2025లో ఏఐ అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిను చాలా కాలం తర్వాత కలవడం ఆనందంగా ఉందని మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ తెలిపారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై తన సహచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. అంతకుముందు బిల్స్ గేట్స్‌తో సీఎం చంద్రబాబుతోపాటు మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా బిల్స్ గేట్స్‌తో సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తమపై నమ్మకంతో మైక్రోసాఫ్ట్ కేంద్రాన్ని నెలకొల్పడం ద్వారా హైదరాబాద్ రూపురేఖలు మారి పోయిన విషయాన్ని ఈ సందర్భంగా బిల్ గేట్స్‌కు గుర్తు చేశారు. అలాగే దక్షిణ భారతదేశంలో బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ కార్యకలాపాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గేట్‌వేగా నిలపాలని కోరారు. ఇక శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఏపీలో ఐటీ అభివృద్ధికి సహాయ, సహకారాలను అందించాలని బిల్స్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ÷రాష్ట్రంలోని ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ ఎకో సిస్టమ్‌ను నడపడానికి ఆఫ్రికాలో హెల్త్ డ్యాష్ బోర్డ్‌ల తరహాలో సామాజిక వ్యవస్థాపకతలో ఫౌండేషన్ తరపున నైపుణ్య సహకారాన్ని సైతం అందించాలంటూ బిల్స్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు కోరారు. మీ సహకారంతో స్థానికంగా ఉత్పత్తులపై ప్రపంచ ఆవిష్కరణలను అమలు చేసేలా తమ ప్రభుత్వం పని చేస్తుందని బిల్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.



ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు కొందరికి నచ్చకపోవచ్చు...కానీ అమెరికన్లకు మాత్రం నచ్చి తీరుతుంది. అమెరికా ఫస్ట్ అన్న ఆయన నినాదం బాగా ప్రాచుర్యం పొందింది. ఏ పాలకుడైనా తమ దేశ ప్రయోజనాలను మాత్రమే చూస్తారు. అందుకు అనుగుణంగానే నిర్ణయాలు తీసుకుంటారు. ట్రంప్ కూడా ఇప్పుడు అదేవిధమైన విధానాలతో ముందుకు సాగుతున్నారు. కాకపోతే అమెరికాపై చాలామింది ఆధారపడి బతుకుతున్నందున వారికి ఇవి నచ్చకపోవచ్చు. ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ పిల్లలను కని, వారిని అమెరికా పౌరులు చేస్తామంటే ఎవ్వరికైనా మండుతుంది. ట్రంప్‌కు అక్కడే మండింది. అందుకే జన్మతః పౌరసత్వాన్ని రద్దు చేశారు. ఉద్యోగాలు కూడా స్థానికులకే ఇవ్వాలన్నది ఆయన మొదటినుంచి పట్టుబడుతున్న వ్యవహారమే. హెచ్-1 వీసాల విషయంలోనూ ముఖ్యంగా భారతీయుల్లో ఆందోళన నెలకొంది. మాకు దక్కాల్సిన ఉద్యోగాలను ఎగరేసుకుని పోతున్నారని అమెరికన్లు ఎప్పటి నుంచే గగ్గోలు పెడుతున్నారు. ఇవన్నీ కూడా ట్రంపం ఎన్నికల ప్రచారంలో బాగా ప్రాచుర్యం పొందినవే. అమెరికాకు అనుగుణంగా ట్రంప నిర్ణయాలు తీసుకుంటున్నారు. వీటిని తప్పుపట్టాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఇవి మనకు అనుకూలంగా లేవు కనక మనం బధపడుతున్నారు. అమెరికా ఫస్ట్ అన్న ఆయన నినాదం మేరకు నిర్ణయాలు ఉంటాయని తెలియచేస్తున్నారు. అలా అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసీ చేయగానే ట్రంప్ తను గతంలో ప్రకటించిన మేరకు నిర్ణయాలు తీసుకోవడం మొదలుపెట్టారు. అందులో ఒకటి- పారిస్ ఒప్పందం నుంచి మళ్లీ బయటకు రావడం. పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడతానంటూ తొలిరోజు ప్రసంగంలో దేశ ప్రజలకు హామీ ఇచ్చిన ట్రంప్.. భూతాపానికి ముకుతాడు వేసేందుకు 190కి పైగా దేశాలు ఒక్కతాటిపైకి వచ్చి కుదుర్చుకున్న ఒడంబడికనుంచి వైదొలగడంమిగతా ప్రపంచ దేశాలకు నచ్చలేదు. అందుకే అమెరికాకు తొలిసారి అధ్యక్షుడయ్యాక ట్రంప్ ఈ ఒప్పందంనుంచి వైదొలగడంతో ప్రపంచ దేశాలన్నీ ఆందోళన వెలిబుచ్చాయి. దూకుడుతనానికీ, దుందుడుకు స్వభావానికి డొనాల్డ్ ట్రంప్ పెట్టింది పేరు. అలా ఉండటమే తనకు రెండోసారి అధ్యక్ష పదవిని కట్టబెట్టిందని ఆయన ప్రగాఢంగా విశ్వసిస్తారు. కీలకమైన పారిస్ ఒప్పందం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకున్న బైడెన్, తాను అధికారంలోకి వచ్చాక 2021లో మళ్లీ ఒప్పందంలో అమెరికాను చేర్చారు. తాను పట్టిన కుందేటికి మూడేకాళ్లు అని నిర్ద్వంద్వంగా, నిస్సంకోచంగా వాదించే ట్రంప్ మళ్లీ అధ్యక్షుడు కాగానే ఈ ఒప్పందాన్ని కాలరాచేందుకు ఉద్యుక్తుడయ్యారు. అంతేకాదు, కొవిడ్ వ్యాప్తి సమయంలో బాధ్యతారహితంగా ప్రవర్తించిందనే ఆగ్రహంతో ప్రపంచ ఆరోగ్య సంస్థనుంచి కూడా వైదొలగుతూ ఆయన నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీనివల్ల అమెరికాకు వచ్చే లాభం ఎంతన్నది ఆయన చేస్తున్న వాదనగా ఉంది.కృత్రిమ మేధ విస్తరిస్తే మనవాళి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్న ఆందోళనలను దృష్టిలో ఉంచుకుని, బైడెన్ ప్రభుత్వం దీని విస్తరణపై విధించిన ఆంక్షలను తాజాగా ట్రంప్ తొలగించారు. కీలకమైన అంశాలపై లోతైన అధ్యయనం, విస్తృతమైన చర్చలు.. ఏవీ లేకుండా వచ్చీరాగానే కార్యనిర్వాహక ఆదేశాలు జారీ చేయడం ఆయన తొందరపాటుకు నిదర్శనమనే చెప్పాలి. పదవిలోకి రాకముందే హమాస్- ఇజ్రాయెల్ యుద్ధానికి ముగింపు పలికారనే ఘనతను ట్రంప్ దక్కించుకున్నారు. ఆయన హెచ్చరికలవల్లే ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ దిగి వచ్చారని విశ్వసించేవారు ఎంతోమంది ఉన్నారు. రష్యా -ఉక్రెయిన్ యుద్ధానికి కూడా ట్రంప్ చరమాంకం పలుకుతారని ఆయన అనుయాయులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు యుద్ధ విరమణకు కృషి చేస్తూ, మరోవైపు గ్రీన్‌లాండ్‌నూ, పనామా కాలువనూ స్వాధీనం చేసుకుంటామంటూ తొలిరోజే రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన ట్రంప్ మనస్తత్వాన్ని ఎలా అర్థం చేసుకోవాలి అనేది ఇక్కడ ప్రశ్న. తొలిసారి మాదిరిగానే ఈసారి కూడా ట్రంప్ ప్రసంగం దూకుడుగా, తన మద్దతుదారులు, దేశప్రజలలో ఉత్సాహం నింపేదిగా సాగింది. 'అమెరికాకు స్వర్ణయుగం మొదలైంది. మునుపెన్నడూ లేనంత దృఢమైన, పటిష్ఠమైన, అసాధారణమైన దేశంగా అమెరికాను తీర్చిదిద్దుతా'నంటూ ఆయన అభిమానుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. మొదటిసారికంటే ఈ తడవ మరింత శక్తిమంతమైన నేతగా ట్రంప్ నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ప్రతినిధుల సభలోనూ, సెనేట్‌లోనూ మెజారిటీ బలం రిపబ్లికన్ పార్టీదే కావడం ఇందుకు కారణం. భారత్,అమెరికా ద్వైపాక్షిక సంబంధాల విషయానికొస్తే మోడీ- జో బైడెన్ హయాంలో ఇరుదేశాల మధ్య బంధం మున్నెన్నడూ లేనంతగా బలోపేతమైందనేది జగద్విదితం. శత్రువుకు శత్రువు మనకు మిత్రుడన్న నానుడిని నిజం చేస్తూ ఇరు దేశాలకూ పక్కలో బల్లెంలా మారిన చైనా.. ఈ రెండు దేశాల మధ్య స్నేహసంబంధాలు బలపడటానికి కారణమైంది. అమెరికా ఉత్పత్తులపై భారత్ భారీ సుంకాలు విధిస్తోందని అంటూ ఇప్పటికే పలు సందర్భాల్లో ఆగ్రహం వ్యక్తం చేసిన ట్రంప్, భారత్ ఉత్పత్తులపైనా అదే విధంగా సుంకాలు విధించే అవకాశం ఉండవచ్చు. అంతమాత్రానికే, ఇరు దేశాల మధ్య సంబంధాలు బలహీన పడతాయని భావించరాదు. ట్రంప్ విదేశాంగ విధానంలో కొంత గందరగోళం ఉంటుందన్నది విస్పష్టం. అమెరికాకు ప్రత్యామ్నాయ ఆర్థిక శక్తిగా ఎదిగుతున్న చైనా మెడలు వంచడం అనుకున్నంత సులభమేమీ కాదు. ఏదేమైనా ఎవరి విధానాలు వారివి. వారికి అనుగుణంగానే ఇతర దేశాలు నడుచుకోవాలి. అవి మనకు ఉపయోగమా కాదా అన్నది ముఖ్యం కాదు. అక్కడి చట్టాలు, పరిస్థితులకు అనుగుణంగా మనం నడుచుకోగలమా లేదా అన్నదే ముఖ్యం.

కమిటీ వేసింది. దీంతో.. కమిటీ గాంధీ ఆసుపత్రికి రానుంది. కిడ్నీ రాకెట్ ప్రధాన సూత్రదారులపై నిజానిజాలు తెలుసుకునేందుకు కమిటీని నియమించింది ప్రభుత్వం. ఉస్మానియా మాజీ సూపరిండెంట్ నాగేందర్ నేతృత్వంలో నెఫ్రాలజిస్ట్, యూరాలజిస్టలతో కలిపి హెల్త్ మినిస్టర్ దామోదర్ రాజనర్సింహ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో.. అలకనంద హాస్పిటల్‌ని కమిటీ పరిశీలించింది. హాస్పిటల్స్ సీజ్‌లో ఉండటంతో కమిటీ సభ్యులు గాంధీ హాస్పిటల్‌కు వెళ్లారు. మరోవైపు.. కిడ్నీ రాకెట్ వ్యవహారంపై రంగారెడ్డి జిల్లా డీఎం అండ్ హెచ్‌వో మాట్లాడుతూ.. అలకనంద సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌కి కేవలం ఆరు నెలల క్రితం 9 బెడ్స్‌కి అనుమతులు ఇచ్చామని తెలిపారు. కానీ ఈ ఆసుపత్రిలో దారుణంగా, ఇష్టారాజ్యంగా ట్రాన్స్‌ఎ÷-లాంట్ సర్జరీలు చేస్తున్నారని అన్నారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం ఆస్పత్రి యాజమాన్యంపై కఠినమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇప్పటికే అలకనంద ఆస్పత్రిని సీజ్ చేసాం.. శాశ్వతంగా ఈ ఆస్పత్రిని మూసి వేసే విధంగా చర్యలు తీసుకోబోతున్నామని చెప్పారు. ప్రభుత్వం, ఆరోగ్య శాఖ మంత్రి ఈ అంశం పై చాలా సీరియస్‌గా ఉన్నారని డీఎం అండ్ హెచ్‌వో తెలిపారు. ఎంతటివారైనా వైద్యులపై చర్యలు తప్పవు.. ఇప్పటికే మెడికల్ కౌన్సిల్‌కి ఫిర్యాదు అందజేసామని డీఎం అండ్ హెచ్‌వో తెలిపారు. డాక్టర్స్ లైసెన్స్ రద్దు చేయాల్సిన అవసరం ఉంది.. ఆ దిశగా చర్యలు కౌన్సిల్ తీసుకునే అవకాశం ఉందన్నారు. ఇద్దరు తమిళనాడు నుంచి ఇద్దరు కర్ణాటక నుంచి రావడంతో భాష సమస్య వచ్చింది.. కిడ్నీ మార్పిడి జరిగిన విషయాన్ని దాచే ప్రయత్నం చేశారు.. ఇప్పటికే ఆస్పత్రిలో ఎక్కడ కూడా కిడ్నీ మార్పిడి సర్జరీ జరిగినట్టుగా రాతపూర్వకంగా ఆధారాలు లేకుండా జాగ్రత్త పడ్డారని డీఎం అండ్ హెచ్‌వో పేర్కొన్నారు. ఇలాంటివి పునరావృత్తం కాకుండా చర్యలు చేపడుతున్నామని అన్నారు. ప్రాణాలతో చెలగాటం ఆడుతూ ఇలాంటి సర్జరీలు చేయడంపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు. త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసాం.. పూర్తి స్థాయి రిపోర్ట్ ప్రభుత్వానికి అందజేస్తామని డీఎం అండ్ హెచ్‌వో పేర్కొన్నారు.

## గత ప్రభుత్వం వ్యవస్థలను భ్రష్టు పట్టించది

### హోంమంత్రి వంగలపూడి అనిత



అమరావతి, యదార్థవాది ప్రతినిధి, జనవరి22 : గత ప్రభుత్వంపై ఏపీ హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత మరోసారి ఫైర్ అయ్యారు.. ఐదేళ్లలో అన్నీ వ్యవస్థలు భ్రష్టు పట్టాయని విమర్శించారు..పోలీసులకు కావాల్సిన కనీస సౌకర్యాలు కల్పించటంలో గత ప్రభుత్వం విఫలమైందని దుయ్యబట్టారు.. అయితే, టెక్నాలజీని ఉపయోగించుకోవటంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆదర్శంగా తీసుకోవాలన్నారు.. భద్రత విషయంలో రాజీ లేకుండా పోలీసులు పనిచేస్తున్నారన్నారు.. ప్రజా ప్రతినిధులు కూడా ప్రజల భద్రత కోసం అంకితభావంతో ఉన్నారన్నారని పేర్కొన్నారు.. ప్రకృతి వైపరీత్యాలతో పాటు అత్యవసర సమయాల్లో పోలీసుల సేవలు హర్షణీయమన్నారు.. పెద్ద నగరాల్లో ట్రాఫిక్ సమస్యలు లేకుండా టెక్నాలజీని ఉపయోగించుకునేలా చర్యలు చేపడుతున్నామన్నారు.. బుడమేరు వరదలను కూడా సమర్థవంతంగా ఎదుర్కొన్నామన్నారు.. శాంతి భద్రతల విషయంలో రాజీ లేకుండా పోలీసులు పనిచేస్తున్నారన్నారని వెల్లడించారు.. ఇక, రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి లేకుండా చేసేందుకు అన్నీ మార్గాలు అన్వేషిస్తున్నామన్నారు.

ఇస్తుంటే ఇతర నేతలు మాత్రం అమెరికా ఫస్ట్ విధానానికి కట్టుబడి ఉన్నారు. ఈ క్రమంలోనే తాజాగా దీనిపై అమెరికా నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. తనకు రెండు వైపుల వాదనలూ నచ్చాయన్నారు. అయితే, సమర్థవంతమైన ప్రజలు అమెరికాలోకి రావాలని తాను కోరుకుంటున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఈ మేరకు వైట్‌హౌస్‌లో ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ఆయన బదులిచ్చారు. 'ఈ అంశంపై నాకు రెండు వైపుల వాదనలూ నచ్చాయి. సమర్థవంతులైన వ్యక్తులు మన దేశంలోకి రావడాన్ని నేనూ ఇష్టపడతాను. కేవలం ఇంజనీర్ల గురించి మాత్రమే నేను మాట్లడటం లేదు. అన్ని స్థాయిల వ్యక్తులను దృష్టిలో ఉంచుకొని ఈ మాట చెబుతున్నా. దేశ వ్యాపారాలను విస్తరింపచేసేందుకు మాకు సమర్థవంతమైన, నైపుణ్యం కలిగిన వ్యక్తులు కావాలి. అది హెచ్1బీ వీసాతో సాధ్యమవుతుంది. అందుకే నేను రెండు వాదనలనూ సమర్థిస్తున్నా' అని ట్రంప్ పేర్కొన్నారు. అర్హత కలిగిన సాంకేతిక నిపుణులు అమెరికాకు వచ్చేందుకు హెచ్1బీ వీసా ఉపయోగ పడుతోందని ఎలాన్ మస్క్, వివేక్ రామస్వామి పేర్కొన్నారు. అయితే, ఈ విషయంపై రిపబ్లికన్ పార్టీకి చెందిన నిక్కీ హేలీ భిన్నమైన వాదనను వినిపించారు. 'నేను సౌత్ కరోలినా గవర్నర్‌గా పనిచేసిన సమయంలో

నిరుద్యోగిత రేటు 11 శాతం నుంచి 4 శాతానికి పడిపోయింది. విదేశీ ఉద్యోగులను కాకుండా పెట్టుబడులను మాత్రమే ఆహ్వానించాం కాబట్టే అది సాధ్యమైంది. కొత్త ఉద్యోగాల కోసం ప్రజలకు శిక్షణ ఇవ్వడం వల్ల వారు ఇప్పుడు విమానాలు, ఆటోమొబైల్స్ తయారీలో రాణిస్తున్నారు. సాంకేతిక రంగాన్ని బలోపేతం చేయాలని భావిస్తే ముందు విద్యారంగంపై దృష్టిసారించాలి. అంతేకానీ అమెరికన్లను తక్కువ అంచనా వేయొద్దు' అని స్పష్టంగా తన అభిప్రాయాన్ని వినిపించారు.ప్రత్యేక నిపుణులైన విదేశీయులను మరింత తేలిగ్గా నియమించుకొనేందుకు అమెరికా కంపెనీలకు అవకాశం కల్పిస్తూ మాజీ అధ్యక్షుడు జో బైడెన్ కార్యవర్గం పలు నిబంధనల్లో మార్పులు చేసింది. దీంతోపాటు సులువుగా ఎఫ్-1 విద్యార్థి వీసాలను హెచ్-1బీ వీసాలుగా మార్చుకొనే అవకాశం కల్పించింది. ఇది లక్షల మంది భారతీయ వృత్తి నిపుణులకు ప్రయోజనం కల్పించనుంది. ఈ వీసా నాన్ ఇమిగ్రెంట్ కేటగిరీలోకి వస్తుంది. టెక్నాలజీ కంపెనీలు విదేశీ వృత్తి నిపుణులను దీని సాయంతో నియమించుకుంటున్నాయి. ముఖ్యంగా భారత్, చైనా దేశాలు ఈ వీసా నుంచి చాలా ప్రయోజనం పొందుతున్నాయి.

## దావోస్‌లో ప్రత్యేక ఆకర్షణగా తెలంగాణ పెవిలియన్

**మొదటిపేజీ తరువాయి...**

దాదాపు 18 రంగాలకు చెందిన వివిధ పరిశ్రమలకు అవసరమైన ప్రపంచ స్థాయి నైపుణ్యాలపై యువతకు శిక్షణను అందిస్తోంది. వీటితో పాటు ఐఎస్బీ, ఐఐఐటీ, నల్సార్ లాంటి ప్రముఖ విద్యా సంస్థలను ఈ జాబితాలో ప్రస్తావించారు.అభివృద్ధి నినాదాలతో తెలంగాణ భవిష్యత్తు ప్రణాళికలను ప్రదర్శించారు. దేశంలోనే అత్యంత నివాసయోగ్యమైన సిటీగా హైదరాబాద్ నగరానికి ఉన్న ప్రత్యేకతలు, ఆకర్షణలను కళ్లకు కట్టించేలా బ్యాక్ గ్రౌండ్ వాల్ పోస్టర్లను అమర్చారు. తెలంగాణలో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల సమాచారాన్ని ఈ పెవిలియన్‌లో పొందుపరిచారు. దేశంలోనే మూడో అతి పెద్ద మెట్రో నెట్ వర్క్, ఎయిర్ పోర్ట్ వరకు మెట్రో విస్తరణ, దేశ విదేశీ ప్రయాణీకులకు అనువైన అంతర్జాతీయ విమానాశ్రయం, హైదరాబాద్ చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డుతో పాటు కొత్తగా తలపెట్టిన రీజనల్ రింగ్ రోడ్డుతో మెరుగైన రవాణా సదుపాయాలను ఇందులో ప్రస్తావించారు. తెలంగాణలో పెట్టుబడులకు ప్రజా ప్రభుత్వం అనుసరిస్తున్న సానుకూల విధానాలను ఇందులో ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన చిన్న, మధ్యతరహా పరిశ్రమల విధానంతో పాటు, ఎలక్ట్రిక్ వెహికల్స్, లైఫ్ సైన్సెస్, ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్లు, ఇంధన రంగాల అభివృద్ధికి ప్రోత్సహకాలతో పాటు పరిశ్రమలకు అవసరమైన అనుమతులకు సులభమైన సింగిల్ విండో క్లియరెన్స్ విధానాన్ని ఇందులో ప్రస్తావించారు. దేశంలోనే ఉన్నత జీవన ప్రమాణాలు అందుబాటులో ఉన్న అత్యంత నివాసయోగ్యమైన నగరం హైదరాబాద్. చారిత్రకంగా సాంస్కృతికంగా వారసత్వంగా హైదరాబాద్ సిటీకి ప్రాధాన్యతలు, ఇక్కడి కళా సంపదను ప్రచారం చేయటంతో పాటు గ్రేటర్ సిటీ అభివృద్ధికి ఉన్న భవిష్యత్తు లక్ష్యాలను ఇందులో విశ్లేషించారు. భద్రతతో పాటు తక్కువ జీవన వ్యయం ఉన్న నగరాల్లో ఒకటిగా హైదరాబాద్ పెట్టుబడులకు గమ్య స్థానంగా నిలిచింది. హైదరాబాద్ నగరం ఏర్పడినప్పటి నుంచి ఎదిగిన తీరును చార్మినార్‌తో పాటు సికింద్రాబాద్ క్లాక్ టవర్, హైటెక్ సిటీ.. అధునాతన ఫ్యూచర్ సిటీ నమూనాను తలపించే వాల్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంది. తెలంగాణ రైజింగ్ 2050 లక్ష్యానికి అనుగుణంగా ఫ్యూచర్ సిటీ 14 వేల ఎకరాల్లో విస్తరిస్తుందని, అందులో 6000 ఎకరాల్లో అటవీ పరిరక్షణ ఎకో జోన్ ఉంటుందని.. ఇది దేశంలోనే మొట్టమొదటి నెట్ జీరో సిటీగా అభివృద్ధి చెందుతుందని భవిష్యత్తు విజన్‌ను ఇందులో పొందుపరిచారు. ఇన్నోవేషన్, ఎలక్ట్రానిక్స్, మెడికల్ టూరిజం, మరియు ఎకో-టూరిజం వంటి ప్రత్యేక జోన్లతో 'వర్క్, లైవ్, లెర్న్, ప్లే' కాన్సెప్ట్ పై ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించింది.

## వైజాగ్, తిరుపతి నగరాల్లో డాటా సెంటర్లు

**మొదటిపేజీ తరువాయి...**

దావోస్, జనవరి22 : దావోస్ పర్యటనలో ఉన్న మంత్రి నారా లోకేష్ వరుసగా వివిధ సంస్థల ప్రతినిధులతో సమావేశం అవుతున్నారు.. రాష్ట్రంలో ఉన్న అవకాశాలు.. పెట్టుబడులకు ఉన్న అనుకూల పరిస్థితులను వివరిస్తూ.. పెట్టుబడులతో రండి అని ఆహ్వానిస్తున్నారు.. తాజాగా, టెమాసెక్ హోల్డింగ్స్ భారత స్ట్రాటజిక్ ఇనిషియేటివ్ హెడ్ రవి లాంబాతో సమావేశం అయ్యారు. శరగవేగంగా అభివృద్ధి చెందుతున్న ఏపీలో టెమాసెక్ గ్రూపు అనుబంధ సంస్థ క్యాపిటా ల్యాండ్ ద్వారా ఇండస్ట్రియల్ పార్కులు, డాటా సెంటర్లలో పెట్టుబడులు పెట్టాలని కోరారు.. విశాఖ, తిరుపతిలో కమర్షియల్ స్పేస్ ఏర్పాటు చేయడంతో పాటు, పారిశ్రామిక క్లస్టర్లలో ఆర్ఈఐటీ విధానంలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. సెంబ్ కార్ప్‌తో కలిసి రెన్యువబుల్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు. విశాఖ, తిరుపతిలో సెమాటెక్ టెలీమీడియా ద్వారా డేటా సెంటర్లు, డేటా సెంటర్ పార్కుల ఏర్పాటుకు సహకరించాలన్నారు. ఏపీ ఇండస్ట్రియల్ క్లస్టర్‌లలో ఆర్ఇఐటి మోడల్‌లో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయమన్నారు.. వైజాగ్, తిరుపతి నగరాల్లో కమర్షియల్ స్పేస్ ఏర్పాటు చేయాలని లోకేష్ కోరారు.. అనుబంధ సంస్థ సెంబ్ కార్ప్ తో కలిసి రెన్యువబుల్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ రంగాల్లో పెట్టుబడులు పెట్టమని మంత్రి లోకేష్ ఆహ్వానించారు.. విశాఖ, తిరుపతిలో సెమా టెక్ టెలీమీడియా ద్వారా డేటా సెంటర్లు, డాటా సెంటర్ పార్కుల ఏర్పాటుకు సహకరించమని కోరారు.. ఏపీలో మూడు అతిపెద్ద ఇండస్ట్రియల్ కారిడార్లు, 20 ఇండస్ట్రియల్ క్లస్టర్లు ఉన్నాయని.. పవర్ ట్రాన్స్ మిషన్ ను బలోపేతం చేయడం, గ్రిడ్ స్థిరత్వాన్ని మెరుగుపర్చడం, బ్యాకప్ కోసం సెంబ్ కార్ప్ ఇండియా ద్వారా పెట్టుబడులు పెట్టాలని కోరారు.. ఇక, రాబోయే మూడేళ్లలో భారత ÷నాన్షియల్ సర్వీసెస్, హెల్త్ కేర్ రంగాల్లో 10 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టాలని భావిస్తున్నామన్నారు టెమాసిక్ హోల్డింగ్ హెడ్ లాంబా.. 2028 నాటికి క్యాపిటా ల్యాండ్ ద్వారా భారత రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులను రెట్టింపు చేయాలని అనుకుంటున్నాం



అన్నారు.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలపై సహచర ఎగ్జిక్యూటివ్ లతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు..పవర్ ట్రాన్స్‌మిషన్‌ను బలోపేతం చేయడం, గ్రిడ్ స్థిరత్వాన్ని మెరుగుపర్చడం, బ్యాకప్ కోసం సెంబ్ కార్ప్ ఇండియా ద్వారా పెట్టుబడులు పెట్టాలని మంత్రి నారా లోకేశ్ కోరారు. 2028 నాటికి క్యాపిటా ల్యాండ్ ద్వారా భారత రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులను రెట్టింపు చేయాలని అనుకుంటున్నట్లు రవి లాంబా వెల్లడించారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై సహచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. ట్రాఫిక్ జామ్ కారణంగా కాంగ్రెస్ సెంటర్‌లో భేటీకి మంత్రి లోకేశ్ కాలినడకన వెళ్లారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నవీన ఆవిష్కరణలు జరగాలని మంత్రి లోకేశ్ అన్నారు. దావోస్‌లో విద్యారంగ గవర్నర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'ఏఐ శిక్షణకు మద్దతు, శిక్షణ పొందిన వర్క్‌ఫోర్స్‌ను రూపొందించడానికి, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు 3 ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను స్థాపించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం 2024-25 మధ్యంతర బ్జడెట్‌లో రూ. 255 కోట్లు కేటాయించాం. పోటీతత్వాన్ని పెంచేందుకు స్టెమ్ , ఏఐ విద్యపై దృష్టి సారించాం. 2047 నాటికి 95 శాతం నైపుణ్యం కలిగిన శ్రామికశక్తిని తయారు చేయాలని ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా పెట్టుకుంది. విస్తృత ఉపాధి కల్పన, సౌకర్యవంతమైన వర్క్‌ఫోర్స్ మోడల్‌తో నిరంతర అప్‌స్కిల్లింగ్ కార్యక్రమాలు ఏర్పాటు చేసి రాష్ట్రాన్ని గ్లోబల్ టాలెంట్ హబ్‌గా తీర్చిదిద్దాలనే లక్ష్యాన్ని నిర్దేశిరచుకున్నాం' అని లోకేశ్ వివరించారు.

ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు



# కొనసాగుతున్న పెట్టుబడుల వేట

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి22: తెలంగాణ ప్రభుత్వం దావోస్‌లో పెట్టుబడుల వేట కొనసాగిస్తోంది. ఇదివరకే యూనిలీవర్, హెచ్‌సీఎల్ లాంటి దిగ్గజ కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంది. తాజాగా హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు కంట్రోల్ ఎస్ ముందుకొచ్చింది. ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగంగా రూ.10 వేల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కంట్రోల్ ఎస్ సంస్థ ప్రతినిధులు సంతకాలు చేశారు. తెలంగాణలో అత్యాధునిక డేటాసెంటర్ క్లస్టర్‌ను నెలకొల్పేందుకు కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ లిమిటెడ్ కంపెనీ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు తెలంగాణ బృందంతో భేటీ అనంతరం సంతకం చేసింది. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణ ప్రభుత్వంతో ఈ ఒప్పందం కుదిరింది. ఆర్టిఫిషియల్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఈ కంపెనీ రూ. 10,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. ఓవరాల్ గా 400 మెగా వాట్ల సామర్థ్యంతో ఈ డేటా సెంటర్ రూపొందనుంది. ఈ ప్రాజెక్ట్ దాదాపు 3,600 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయని తెలంగాణ ప్రతినిధులు అంచనా వేశారు. ఈ సమావేశం అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. తెలంగాణ డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో కంట్రోల్ ఎస్ వారు నెలకొల్పనున్న ఈ డేటా సెంటర్ మరో మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. ఐటీ సేవల సామర్థ్యం తెలంగాణలో పెరుగుఉందని, నగరంలో ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని అన్నారు. డేటా సెంటర్ల ఏర్పాటుతో తెలంగాణ ఐటీ సేవలలో మరింత వృద్ధి సాధిస్తాయని కంట్రోల్ ఎస్ సీఈవో శ్రీధర్ పిన్నపురెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి సాంకేతిక అభివృద్ధిలో భాగస్వామ్యం పంచుకోవటంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం చేసుకోవడంపై గర్వంగా ఉందన్నారు. యూనిలీవర్ తెలంగాణలో పెట్టుబడులకు ప్రభుత్వంతో చర్చలు జరిపింది. వినియోగ వస్తువుల తయారీలో యూనిలీవర్‌కు మంచి పేరుంది. కామారెడ్డిలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుతో పాట్ను బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు యూనిలీవర్ సంసిద్ధత వ్యక్తం చేసింది. ఆపై టెక్ దిగ్గజం హెచ్‌సీఎల్ సైతం హైదరాబాద్‌లో పెట్టుబడులకు ముందుకొచ్చింది. 3.2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో పెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. ఈ సెంటర్ ఏర్పాటుతో 5000 మందికి ఉద్యోగాలు వస్తాయని సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

# రవాణా రంగంలో పెట్టుబడులకు అవకాశం

-ప్రపంచస్థాయి ప్రమాణాలతో హైదరాబాద్ అభివృద్ధి
-ఫ్యూచర్ సిటీలో అత్యుత్తమ మొబిలిటీ వ్యవస్థ
-జీహెచ్ఎంసీ పరిధిలో 3వేల ఎలక్ట్రిక్ బస్సులు ఏర్పాటు
-తీరప్రాంతం లేని లోటును పూడ్చేందుకు డ్రై పోర్టు




దావోస్, జనవరి22 : రవాణా రంగంలో పెట్టుబడులకు ముందుకు రావాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు. దావోస్‌లో ప్రపంచ ఆర్థిక ఫోరం, సీఐఐ, హీరో మోటార్ కార్ప్ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం పాల్గొన్నారు. ప్రపంచ స్థాయి అత్యున్నత ప్రమాణాలతో హైదరాబాద్‌ను అభివృద్ధి చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌ను ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన, పర్యావరణ అనుకూల నగరంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి రావాలన్నారు. రాష్ట్రంలోని నాలుగు కోట్ల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు సహకరించాలని పారిశ్రామికవేత్తలను సీఎం ఆహ్వానించారు. రాష్ట్ర ప్రజలు తక్కువ ఖర్చుతో.. వేగంగా ప్రయాణించాలనేది ప్రభుత్వ ఆకాంక్ష అని వివరించిన సీఎం.. అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం సమకూరుస్తుందని భరోసా ఇచ్చారు. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో ప్రపంచంలోనే అత్యుత్తమ మొబిలిటీ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు సీఎం వెల్లడించారు. విద్యుత్ వాహనాలపై రోడ్ టాక్స్, రిజిస్ట్రేషన్ ఛార్జీలు రద్దు చేసినట్లు వివరించారు. దేశంలో అత్యధిక ఈవీ వాహనాల విక్రయాలు తెలంగాణలోనే జరుగుతున్నాయన్నారు. మొబిలిటీతో పాటు.. పర్యావరణ అనుకూల వ్యవస్థలు అవసరమని, అందుకే జీహెచ్ఎంసీ పరిధిలో 3వేల ఎలక్ట్రిక్ బస్సులు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. తెలంగాణలో డ్రైపోర్టును నిర్మించి వేర్‌హౌజ్ హబ్‌గా తీర్చిదిద్దు తున్నామన్నారు. రాష్ట్రానికి తీరప్రాంతం లేని లోటును పూడ్చేందుకు డ్రై పోర్టుకు సమీపంగా ఉండే ఏపీలోని మచిలీపట్నం పోర్టుకు ప్రత్యేకంగా రోడ్డు, రైలు మార్గాలతో అనుసంధానం చేయనున్నట్లు సీఎం వెల్లడించారు. నగరాల అభివృద్ధికి, భవిష్యత్తుకు అర్బన్ మొబిలిటీ పునాది వంటిదన్నారు. తక్కువ ఖర్చు, వేగంగా చేరుకునే రవాణా సదుపాయాలున్న నగరాలే ఎక్కువ కాలం మనగలుగుతాయని సీఎం అన్నారు. కోటీ 20 లక్షలకు పైగా జనాభా ఉన్న హైదరాబాద్ లో దాదాపు 100 కిలోమీటర్లకు పైగా కొత్తగా మెట్రో లైన్లను నిర్మిస్తున్నట్లు వివరించారు. ప్రపంచ స్థాయి అత్యున్నత ప్రమాణాలతో హైదరాబాద్ ను అభివృద్ధి చేయాలనే తెలంగాణ ప్రభుత్వ సంకల్పానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ ను ప్రపంచంలోనే అత్యంత వేగవంత మైన, పర్యావరణ అనుకూల నగరంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి రావాలని అన్నారు. తెలంగాణలో నాలుగు కోట్ల మంది ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు సహకరించాలని అందరినీ ఆహ్వాని స్తున్నాం. తక్కువ ఖర్చుతో ప్రజలు వేగంగా ప్రయాణించాలన్నది మా ప్రభుత్వ ఆకాంక్ష. అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం సమకూర్చుతుంది. తెలంగాణ భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికలో భాగంగా హైదరాబాద్లో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నాం. పర్యావరణహితంగా హైదరాబాద్ ను నెట్ జీరో సిటీగా తీర్చిదిద్దాలనేది మా అభిమతం. ప్రపంచంలోనే అత్యుత్తమ మొబిలిటీ అవకాశాలు హైదరాబాద్లో ఉండాలని కోరుకుంటున్నాం. ఎలక్టిక్ వెహికిల్స్ పై మేము ప్రత్యేక దృష్టిని సారించాం.ఎలక్ట్రిక్ వాహనాలపై రోడ్ టాక్స్, రిజిస్ట్రేషన్ చార్జీలు రద్దు చేశాం. భారత దేశంలోనే ఈవీ వాహనాలు అత్యధికంగా అమ్ముడు పోయే రాష్ట్రం తెలంగాణ అన్నారు. మొబిలిటీ ఒక్కటే అన్నింటికీ పరిష్కారం కాదు. ఇప్పుడున్న పరిస్థితులను పర్యావరణ అనుకూలంగా మార్చాల్సిన అవసరం ఉంది. అందుకే గ్రేటర్ హైదరాబాద్ సిటీలో ప్రజా రవాణా వ్యవస్థలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశపెడుతున్నాం. తెలంగాణ డ్రైపోర్టును నిర్మించి వేర్ హౌజ్ హబ్ గా తీర్చిదిద్దుతున్నాం. తీరప్రాంతం లేని

ఉడికించాడు. మిగతా శరీర భాగాలను జిల్లెల్లగూడ చందన చెరువులో పారేశాడు. ప్రకాశం జిల్లా జేపీ చెరువుకు చెందిన గురుమూర్తి మాజీ సైనికుడు. వృత్తి రీత్యా డీఆర్డీవోలో ఔట్ సోర్సింగ్ సెక్యూరిటీ పని చేస్తున్నాడు. జిల్లెల్లగూడలోని న్యూ వెంకటేశ్వర నగర్ కాలనీలో భార్య వెంకట మాధవి(35)తో నివాసం ఉంటున్నాడు. వీరికి ఇద్దరు పిల్లలు. ఈ నెల 13న మాధవి కనిపించడం లేదని పోలీస్ స్టేషన్‌లో మృతురాలి తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. ఇలా ఫిర్యాదు చేస్తున్న సమయంలో తనకు ఏ విషయం తెలియనట్లుగా గురుమూర్తి అత్తామామలతో కలిసి మీర్‌పేట పోలీస్ స్టేషన్‌కి వచ్చాడు. అయితే, విచారించిన పోలీసులకు సంచలన విషయాలు తెలిసినట్లు సమాచారం. గురుమూర్తి తన భార్యను చంపిన విషయం తెలిసింది. తన భార్యని చంపడానికి ముందు కుక్కను చంపినట్లు తేలింది. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ ఘటనలో పోలీసులు వివరాలు గోప్యంగా ఉంచుతున్నట్లు తెలుస్తోంది. అత్యంత దారుణంగా భార్యని హత్య చేసినట్లు పోలీసుల విచారణతో తేలింది. భార్యని చంపిన తర్వాత ముక్కలుగా కట్ చేశాడు. ఇలా ఫిర్యాదు చేస్తున్న సమయంలో తనకు ఏ విషయం తెలియనట్లుగా గురుమూర్తి అత్తామామలతో కలిసి మీర్‌పేట పోలీస్ స్టేషన్‌కి వచ్చాడు. అయితే, విచారించిన పోలీసులకు సంచలన విషయాలు తెలిసినట్లు సమాచారం. ఇలా ఫిర్యాదు చేస్తున్న సమయంలో తనకు ఏ విషయం తెలియనట్లుగా గురుమూర్తి అత్తామామలతో కలిసి మీర్‌పేట పోలీస్ స్టేషన్‌కి వచ్చాడు. అయితే, విచారించిన పోలీసులకు సంచలన విషయాలు తెలిసినట్లు సమాచారం. గురుమూర్తి తన భార్యను చంపిన విషయం తెలిసింది. తన భార్యని చంపడానికి ముందు కుక్కను చంపినట్లు తేలింది. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ ఘటనలో పోలీసులు వివరాలు గోప్యంగా ఉంచుతున్నట్లు తెలుస్తోంది. అత్యంత దారుణంగా భార్యని హత్య చేసినట్లు పోలీసుల విచారణతో తేలింది. భార్యని చంపిన తర్వాత ముక్కలుగా కట్ చేశాడు. కమర్షియల్ సిలిండర్ తీసుకువచ్చి మృతదేహానికి చెందిన ముక్కలను ఉడకబెట్టి, వాటిని ఎండబెట్టి రోకలితో పొడిగా మార్చినట్లు తేలింది. మృతదేహానికి చెందిన పొడిని బకెట్‌లో తీసుకెళ్లి చెరువులో పారేశాడు. నిందితుడు గురుమూర్తి మృతదేహాన్ని పొడిగా మార్చడంతో ఆనవాళ్లు లేకుండా పోయాయి. సంక్రాంతి పండుగ మూడు రోజుల పాటు ఇంట్లోనే మృతదేహాన్ని కోసి కాల్చి వేసి బూడిద చేసినట్లు తెలిసింది. ప్రస్తుతం మృతదేహానికి సంబంధించిన పొడి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## కూడవెల్లి ఆలయాన్ని సందర్శించిన స్థానిక ఎమ్మెల్యే

-జాతరకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు చేసిన చేశారు.
-ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



దుబ్బాక, యదార్థవాది ప్రతినిధి, జనవరి 22 : సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం అక్బర్పేట్ భూంపల్లి మండల పరిధిలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన, దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ కూడవెల్లి రామలింగేశ్వర స్వామి జాతర ఏర్పాట్లను పరిశీలించి, ప్రత్యేక పూజలు నిర్వహించిన దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి స్వామి వారికీ ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించారు. కూడవల్లి రామలింగేశ్వర స్వామి దయతో దుబ్బాక నియోజకవర్గం ప్రజలు సుభిక్షంగా ఉండాలని వారు కోరారు ప్రతి ఏటా ఘనంగా నిర్వహించే ఈ జాతర చాలా ప్రసిద్ధి చెందిందని, ఉమ్మడి మెదక్ జిల్లా నుండి కాకుండా తెలంగాణలోని అన్ని ప్రాంతాల నుండి మహారాష్ట్ర నుండి కూడా భక్తులు అనేక సంఖ్యలో విచ్చేస్తారని ఎమ్మెల్యే తెలియజేశారు.. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధికారులకు జాతరకు సంబంధించిన ఏర్పాట్ల గురించి, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఎమ్మెల్యే వారికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలోఎస్టి ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు రూ.45,500 కోట్ల భారీ పెట్టబడి

-ప్రభుత్వంతో సన్ పెట్రో కెమికల్స్ ఎంవోయూ
-సన్ పెట్రో కెమికల్స్ ప్రాజెక్టులతో 7వేల మందికి ఉద్యోగాలు

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి22 : తెలంగాణలో భారీ పెట్టుబడులపై దావోస్‌లో మరో కీలక ఒప్పందం జరిగింది. రూ.45,500 కోట్ల పెట్టుబడులతో సన్ పెట్రో కెమికల్స్ ఎంవోయూ చేసుకుంది. భారీ పంప్డ్ స్టోరేజీ పవర్, సోలార్ పవర్ ప్రాజెక్టుల ఏర్పాటుపై ఒప్పందం జరిగింది. రాష్ట్రంలోని నాగర్ కర్నూల్, మంచిర్యాల, ములుగు ప్రాంతాల్లో ప్రాజెక్టులు ఏర్పాటు కానున్నాయి. సన్ పెట్రో కెమికల్స్ ప్రాజెక్టులతో 7వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం తెలిపింది. దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో మూడో రోజు తెలంగాణకు భారీగా పెట్టుబడులు వచ్చాయి. సన్ పెట్రో కెమికల్స్ సంస్థ తెలంగాణలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. తెలంగాణలో రూ.45,000 కోట్లు ఇన్వెస్ట్ చేసేందుకు ఆ సంస్థ అంగీకరించింది. ఈ మేరకు దావోస్‌లో తెలంగాణ ప్రభుత్వంతో సన్ పెట్రో కెమికల్ సంస్థ ఎంవోయూ చేసుకుంది. రాష్ట్రంలో భారీ పంప్డ్ స్టోరేజ్ జల విద్యుత్తు, సౌర విద్యుత్ ప్రాజెక్టులను ఈ సంస్థ ఏర్పాటు చేయనుంది. ఈ ఒప్పందంతో దాదాపు రాష్ట్రంలోని 7,000 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. ఇప్పటివరకు దావోస్ వేదికగా తెలంగాణ ప్రభుత్వం చేసుకున్న భారీ ఒప్పందం ఇదే కావడం గమనార్హం. రాష్ట్రానికి భారీ పెట్టుబడి రావడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, తెలంగాణ అధికారుల బృందం సంతోషం వ్యక్తం చేసింది. దావోస్‌లో జరుగుతోన్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ బృందం వెళ్లిన విషయం తెలిసిందే. రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యంగా తెలంగాణ టీమ్ వివిధ కంపెనీల ప్రతినిధులతో భేటీ అవుతున్నారు. తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అవకాశాలు, ప్రభుత్వం కల్పించే రాయితీల గురించి కంపెనీలకు వివరిస్తున్నారు. ఇప్పటికే యూనీ లివర్, స్కైరూట్, కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ లిమిటెడ్ సంస్థ వంటి సంస్థలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. తాజాగా సన్ పెట్రో కమికల్స్ సంస్థ కూడా భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది.

## ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన ఉండాలి




సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 22 : రోడ్లపై జరిగే వాహనాల ప్రమాదాలపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని, విద్యార్థులు రోడ్లపై జాగ్రత్త ఉండాలని జిల్లా రవాణా శాఖ అధికారి జి సురేష్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక స్వామినారాయణ గురుకుల పాఠశాల, ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ రోడ్లపై వచ్చిపో వాహనాలను విద్యార్థులు గమనించి రోడ్డు దాటాలని, కారులో వెళ్లేవారు సీటు బెల్టు ధరించేలా చూడాలని తెలిపారు. సీటు బెల్టు ధరించడం ద్వారా ప్రమాదాలను నివారించుకోవచ్చు అని చెప్పారు. ప్రభుత్వం నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పక ఆచరించాలని తెలిపారు. వాహనదారుడు తన వాహనాన్ని పార్కు చేసేటప్పుడు నిర్దేశిత పార్కింగ్ ప్రదేశంలో ప్రజలకు, ఇతర వాహనాలకు ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ చేయాలని కోరారు. వాహనాల లైట్లను లైట్ ను ఎక్కువ కాంతివంతంగా లేకుండా చూసుకోవాలని చెప్పారు. వాహనాలు యూటర్న్ తీసుకునేటప్పుడు ప్రమాదాలను నివారించడానికి సిగ్నల్ ఇస్తూ, ముందు వెనక చూసుకొని నెమ్మదిగా వెళ్లాలని తెలిపారు. క్రమం తప్పకుండా కారు మెయింటెనెన్స్ సరిగ్గా చూసుకోవాలని అన్నారు. అవగాహన కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మోటార్ రవాణా అధికారి జయప్రకాష్ రెడ్డి, ఏ ఆదిత్య, సహాయ వాహనా అధికారులు పాల్గొన్నారు.

## అయోధ్యలో తొలి వార్షికోత్సవం

అయోధ్య, యదార్థవాది ప్రతినిధి, జనవరి22: అయోధ్యలో రామ్ లల్లా విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ తొలి వార్షికోత్సవం సందర్భంగా బుధవారం దేశం అంతటి నుంచి వేలాది మంది భక్తులు రామ్ మందిరాన్ని దర్శించుకున్నారు. అయోధ్యలో కొత్తగా నిర్మించిన ఆలయంలో రామ్ లల్లా విగ్రహానికి గతేడాది జనవరి 22న ప్రాణ ప్రతిష్ఠ చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో ఆ మైలురాయి ఉత్సవం జరిగింది. గట్టి భద్రత ఏర్పాట్ల మధ్య శ్రీరాముని విగ్రహ దర్శనార్థం బుధవారం సాయంత్రం పొద్దుపోయేంత వరకు ఆలయానికి వస్తూనే ఉండగా, 'జై శ్రీరామ్' పవిత్ర నినాదం మిన్నంటిందని అధికారులు తెలియజేశారు. ఇంతకు ముందు ఈ నెల 11 నుంచి 13 వరకు శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ వార్షికోత్సవాన్ని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ నిర్వహించింది. ఆ సమయంలో కూడా లక్షలాది మంది భక్తులు శ్రీరాముని దర్శనార్థం అయోధ్యకు వచ్చారు. బుధవారం వేలాది మంది భక్తులు వచ్చారని అధికారులు తెలిపారు.

## సభలో పాల్గొన్న మంత్రి ఉత్తమ్



రాజన్న సిరిసిల్ల, యదార్థవాది ప్రతినిధి, జనవరి 22 : రాష్ట్రంలోనే చివరి లబ్ధిదారుడి వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం రాష్ట్ర నీటి పారుదల , పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి రుద్రంగి మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ మహిళలకు, రైతులకు, రైతు కూలీలకు, నిరుద్యోగులకు, పేదలకు ఈ స్థాయిలో ఏ ప్రభుత్వం స్వతంత్ర భారతదేశంలో మేలు చేయలేదని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి సుమారు 90 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని, గత 10 సంవత్సరాల కాలంలో ఎప్పుడు ఈ స్థాయిలో రేషన్ కార్డులు ఇవ్వలేదని, కేవలం 40 వేల కార్డులు మాత్రం అందించారని అన్నారు. జనవరి 26 నాడు ప్రారంభించి రాష్ట్రంలో అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు రేషన్ కార్డు వచ్చే వరకు ప్రక్రియ కొనసాగుతుందని, రాజకీయాలకు అతీతంగా రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని, ప్రజా పాలన కేంద్రాలలో దరఖాస్తు చేసిన, మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసినా, గ్రామ సభలలో దరఖాస్తు ఇచ్చిన విచారించి అర్హత మేరకు కార్డులు మంజూరు చేస్తామని, గ్రామ సభలో ప్రకటించే ప్రాథమిక జాబితాలో పేరు లేని పక్షంలో దరఖాస్తు సమర్పిస్తే అర్హతను పరిశీలించి రేషన్ కార్డు మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలు మండల కేంద్రాలు మున్సిపాలిటీలలో ఉన్న ప్రజాపాలన కేంద్రాలలో కూడా దరఖాస్తులు సమర్పించవచ్చని మంత్రి పేర్కొన్నారు. రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు ప్రస్తుతం దొడ్డు బియ్యం సరఫరా అవుతున్నాయని, వీటిని చాలా మంది తినడం లేదని, నూతన రేషన్ కార్డుల జారీ తరువాత ప్రతి ఒక్కరికి 6 కీలోల నాణ్యమైన సన్న బియ్యం రేషన్ కార్డుల ద్వారా సరఫరా చేస్తామని అన్నారు. ఉమ్మడి రాష్ట్రం ఉన్న సమయంలో సాచురేషన్ పద్దతిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మించామని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత మరోసారి ఇందిరమ్మ ఇండ్లు పథకం ప్రారంభిస్తున్నామని, స్థానిక ఎమ్మెల్యే సొంత ఊరు కాబట్టి ఇక్కడ 100 శాతం అర్హులకు మొదటి దఫా లోనే ఇండ్లు మంజూరు అవుతాయని, ప్రస్తుతం సొంత జాగా ఉండి ఇండ్లు లేని వారికి 5 లక్షల రూపాయలు అందిస్తున్నామని, ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు ఇంటి నిర్మాణానికి 6 లక్షల సహాయం అందజేయ బోతున్నామని అన్నారు. రైతు భరోసా కింద రైతులకు అందే సహాయం 20 శాతం పెంచి ఎకరానికి 12 వేల రూపాయలు అందజేస్తామని, వ్యవసాయ యోగ్యమైన భూమికి పంట వేసిన వేయకుండా రైతు భరోసా అందుతుందని అన్నారు. భూమిలేని కూలీలకు స్వతంత్ర భారతదేశంలో ఎక్కడ లేని విధంగా రైతు కూలీల కుటుంబాలకు 12 వేల రూపాయలు ఇస్తున్నామని తెలిపారు. ఈ నాలుగు పథకాలను గ్రామసభలు నిర్వహించే ప్రజల సమక్షంలోనే లబ్ధిదారులను ఎంపిక చేసి జనవరి 26 నుంచి అమలు చేస్తామని, అర్హులైన చివరి వ్యక్తి వరకు లబ్ధి జరుగుతుందని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని, గ్రామ సభలలో ప్రతిపక్ష పార్టీ నాయకులు అవసరమైన సలహాలు సూచనలు అందించాలని కోరారు. జనవరి 26 నుంచి ప్రారంభించి అర్హత ప్రకారం రేషన్ కార్డులను అందరికీ జారీ చేస్తామని అన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రుద్రంగి గ్రామ ప్రజలు తమ బిడ్డను ఎమ్మెల్యేగా గెలిపించాలని చేసిన కృషి ఫలితంగా తాను నేడు ఎమ్మెల్యే అయ్యానని అన్నారు. 43 వేల 100 ఎకరాలకు సాగు నీరు అందించే రుద్రమ్మ ప్రాజెక్టు ను మొదటి ప్రాధాన్యత లో పెట్టామని, ఈ పనులను త్వరలో ప్రారంభం అయ్యేలా చూడాలని ఆయన మంత్రిని విజ్ఞప్తి చేశారు. రుద్రంగి మండలం మానాల లో పాత చెరువు కొత్త చెరువుకు లిఫ్ట్ అందించే త్రాగు, సాగు నీటికి ఇబ్బందులు ఉండవని , మంజూరు చేయాలని మంత్రికి వినతిపత్రం అందించారు. ప్యాకేజీ 9 లో మలక్ పేట్ రిజర్వాయర్ లో టీఎంసి నీళ్లు నింపామని, 25 కోట్లు విడుదల చేస్తే అప్పర్ మానేరు కు నీళ్లు తీసుకుని వెళ్ళవచ్చని , ఈ నిధులను ప్రాధాన్యత క్రమంలో విడుదల చేయాలని ప్రభుత్వ విప్ కోరారు. వేములవాడ, తిప్పా పూర్, కథలాపూర్ బస్టాండ్ ఆధునికరణ కు నిధులు మంజూరు చేయాలని రవాణా శాఖ మంత్రిని కోరారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రుద్రంగి మండల కేంద్రంలో ప్రాథమికంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 103 , రైతు భరోసా క్రింద 1927 , నూతన రేషన్ కార్డుల కోసం 802, ఇందిరమ్మ ఇండ్ల కోసం 1375 మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. గతంలో సాంకేతిక కారణాల వల్ల వివరాలు, దరఖాస్తుల సమర్పించని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి అర్హత మేరకు పథకాలు అమలుకు చర్యలు చేపట్టామని అన్నారు. అనంతరం మంత్రులు కలికోట - సూరమ్మ ప్రాజెక్ట్ పనులను పరిశీలించారు. పనులు వేగంగా పూర్తి చేసి, ప్రాజెక్ట్ పరిధిలోని భూములకు సాగునీటిని ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మిగిలిన ఇతర పనులకు అన్ని నిధులను త్వరలోనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ఎస్పీ అఖిల్ మహాజన్, ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఏడీ మైన్స్ క్రాంతి కుమార్, కో ఆపరేటివ్ చైర్మన్ మోహన్ రెడ్డి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర పట్టణంలో వంద పడకల హాస్పిటల్ నిర్మాణానికి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, స్థానిక ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేసిన అనంతరం మంత్రి మాట్లాడుతూ రూ.35 కోట్లతో వంద పడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేసుకున్నామని, ఒక సంవత్సరంలో నిర్మాణం పూర్తి చేసి, హాస్పిటల్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని, రోడ్డు ప్రమాదాలలో కాని మరే ఇతర కారణం చేత లో గాయపడిన వారిని ప్రాణాలు కాపాడేందుకు ప్రతి 30 కిలో మీటర్లకు ఓ ట్రామాకేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయబోతున్నామని, అందులో భాగంగా దేవరకద్రలోనూ ఓ ట్రామా కేర్ సెంటర్ రాబోతున్నదని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు మంచి విద్య, వైద్యం, సామాజిక భద్రతను అందించే బాధ్యత తీసుకుందని, ప్రభుత్వ విద్యా సంస్థలు, హాస్పిటల్స్‌లో సకల వసతులు కల్పిస్తున్నామని, ఆరోగ్యశాఖలో సంవత్సర కాలంలోనే సుమారు 8 వేల ఉద్యోగాలను నిపుకున్నమని ఈ ఘనత మీరిచ్చిన ప్రోత్సాలంతోనేనని సాధ్యమైందని వైద్య సేవలను ప్రారంభించబోతున్నామని, త్వరలోనే ఎంఆర్ఐ సేవలను అందుబాటులోకి తీసుకొస్తున్నామని, డయాలసిస్ పేషెంట్లు ఇబ్బంది పడొద్దని, వారికి సమీపంలోనే డయాలసిస్ సేవలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, ఈ ఏడాది కాలంలోనే కొత్తగా 18 డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేశామని, దేవరకద్ర, మక్తల్‌కు కొత్తగా డయాలసిస్ సెంటర్లను మంజూరు చేశామని, ఒక్కో డయాలసిస్ సెంటర్‌లో 5 చొప్పున, పది డయాలసిస్ మిషన్లను అందుబాటులోకి తీసుకొస్తామని, ప్రయివేట్ ప్రైవేట్ ఆస్పత్రిలో ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని మోసం చేయాలని చూసే ప్రైవేట్ హాస్పిటళ్లపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని, గ్రామసభల రూపంలో ప్రజల వద్దకే పాలనను తీసుకొచ్చాం.. అధికారులే ప్రజల వద్దకు వచ్చి దరఖాస్తులు తీసుకుంటున్నారని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు, ఆత్మీయ భరోసా వంటి అన్ని పథకాలు అందజేస్తామని, జాబితాలో మీ పేర్లు లేవని ఆందోళన చెందొద్దని మరోసారి దరఖాస్తుకు అవకాశం కల్పిస్తామని, ప్రతి పేద కుటుంబానికి పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని, దశలవారీగా అర్హులైన అందరికీ ఇళ్లు, రేషన్‌కార్డులు ఇస్తామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.

# ఆర్టీసీ డిపోల ప్రైవేటీకరణ వదంతులు నమ్మొద్దు

## ప్రచారాన్ని ఖండించిన టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి22 : ఎలక్ట్రిక్ బస్సుల పేరిట ఆర్టీసీ డిపోల ప్రైవేటీకరణ ప్రయత్నాలంటూ జరుగుతున్న ప్రచారాన్ని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం తీవ్రంగా ఖండించింది. ఈ ప్రచారంలో ఏ మాత్రం వాస్తవం లేదని స్పష్టం చేసింది. రాష్ట్రంలోని ఆర్టీసీ డిపోలు ప్రైవేట్ సంస్థల పరిధిలోకి వెళ్లిపోతున్నాయనే దుష్ప్రచారం పూర్తి అవాస్తవమని పేర్కొంది. ఎలక్ట్రిక్ బస్సుల మెయింటనెన్స్, ఛార్జింగ్ మినహా ఆపరేషన్స్ అంతా టీజీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలోనే జరుగుతుందని స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వ ఈవీ పాలసీ ప్రకారమే పర్యావరణహితమైన ఎలక్ట్రిక్ బస్సులను ప్రజలకు సంస్థ అందుబాటులోకి తీసుకువస్తోందని పేర్కొంది. డిపోల్లో ఎలక్ట్రిక్ బస్సులతో సహా అన్ని బస్సుల ఆపరేషన్స్ నిర్వహణ పూర్తిగా టీజీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలోనే జరుగుతుందని, అందులో ఎలాంటి అనుమానాలు అవసరం లేదని వెల్లడించింది. కేంద్ర ప్రభుత్వ ఈవీ పాలసీ ప్రకారం హైదరాబాద్‌తో సహా వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, నల్లగొండ, సూర్యాపేట, తదితర ప్రాంతాల్లో ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకు రావడం జరుగుతోంది. జిల్లా కేంద్రాల నుంచి హైదరాబాద్ రూట్లలో ఎక్కువగా ఎలక్ట్రిక్ బస్సులను సంస్థ తిప్పుతోంది. కేంద్రప్రభుత్వ ఫాస్టర్ అడాప్షన్ అండ్ మ్యానుపాక్చరింగ్ ఆఫ్ ఎలక్ట్రిక్ వెహికిల్స్(ఫేమ్)-1 స్కీమ్‌లో భాగంగా 2019 మార్చిలో 40 ఎలక్ట్రిక్ ఏసీ బస్సులను గ్రాస్ కాస్ట్ కాంట్రాక్ట్(జీసీసీ) పద్దతిన ప్రవేశపెట్టడం జరిగింది. పుష్పక్ పేరుతో హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మార్గంలో ఈ బస్సులను సంస్థ నడుపుతోంది. ఆ బస్సుల మెయిన్‌టనెన్స్, ఛార్జింగ్ మినహా ఆపరేషన్స్ అంతా టీజీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలోనే జరుగు తోంది. 2023 మార్చిలో కేంద్ర ప్రభుత్వ నేషనల్ ఎలక్ట్రిక్ బస్ ప్రోగ్రాం(ఎన్ఈబీపీ) కింద 550 ఇంటర్ సిటీ ఎలక్ట్రిక్ బస్సులకు మరియు 500 సిటీ బస్సులకు సొంత టెండర్ ద్వారా ఆర్డర్ ఇవ్వడం ఇవ్వడం జరిగింది. వాటిలో 170 సిటీ, 183 జిల్లాల బస్సులు ఇప్పటికే అందుబాటులోకి వచ్చాయి. ప్రైవేట్ సంస్థల జాప్యం వల్ల మిగతా ఎలక్ట్రిక్ బస్సులు రావడంలో ఆలస్యం జరుగుతోంది. మిగిలిన బస్సులు ఈ ఏడాది మే వరకు సంస్థకు అందజేస్తామని ప్రైవేట్ సంస్థలు పేర్కొన్నాయి. ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్‌లోని ఆరు డిపోలతో పాటు వరంగల్-2, కరీంనగర్-2, నిజామాబాద్-2 డిపోల్లో ఈ ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయి. ఎలక్ట్రిక్ బస్సుల వినియోగంలో దేశవ్యాప్తంగా అవలంభిస్తోన్న ఈవీ పాలసీనే 2019 నుంచి టీజీఎస్ఆర్టీసీ అమలు చేస్తోంది. ఎలక్ట్రిక్ బస్సులను నేరుగా కొనాలంటే వ్యయంతో కూడుకున్న పని. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వ ఈవీ పాలసీ మేరకు గ్రాస్ కాస్ట్ కాంట్రాక్ట్(జీసీసీ) పద్దతిన అంటే బస్సు తిరిగే కిలోమీటర్ల ప్రకారం కంపెనీలకు చెల్లింపులు చేయడం జరుగుతుంది. ప్రతి డిపో పరిధిలో రూరల్, అర్బన్, తదితర భిన్నమైన రూట్లు ఉంటాయి. ఎలక్ట్రిక్ బస్సులను అన్ని రూట్లలో తిప్పడం సాధ్యపడదు. ఎలక్ట్రిక్ బస్సులు తిరిగే కిలోమీటర్ల సామర్థ్యాన్ని బట్టి రూట్లను సంస్థ గుర్తిస్తుంది. ప్రతి డిపోలోనూ ఎలక్ట్రిక్, డీజిల్ మిశ్రమం ఉంటుంది. ప్రైవేట్ అ÷-దదె బస్సుల మాదిరిగానే ఎలక్ట్రిక్ బస్సులన్నీ టీజీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలోనే నడుస్తాయి. ఆ బస్సుల ద్వారా వచ్చే టికెట్ ఆదాయం నేరుగా సంస్థకే వస్తోంది.

# వ్యాధి నిరోధక టీకాలు తీసుకోవాలి

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 22 : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నాగారం పరిధిలోని చంద్ర రెడ్డి నగర్ అంగన్వాడీ కేంద్రం యందు నిర్వహించిన జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోట చలం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది విధిగా గర్భిణీలకు, చిన్న పిల్లలకు క్రమం తప్పకుండా టీకాల కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. గర్భిణీలు, బాలింతలు చిన్న పిల్లలకు ఈ కార్యక్రమాన్ని స్వాదివినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్య సిబ్బంది 30 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరికి ఆసంక్రమణ వ్యాధుల నివారణ కార్యక్రమంలో షుగర్, బి. పి క్యాన్సర్ కేసులను పరీక్షలు నిర్వహించి సకాలంలో గుర్తించి మందుల వాడడం ద్వారా అదుపులో ఉంచుకోవడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో లభిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నపిల్లలు క్రమం తప్పకుండా తీసుకోవాలని పిల్లలు శారీరకంగా మానసికంగా ఎదగడానికి పాలు గుడ్లు బాలమృతం వంటి పౌష్టికమైన ఆహారాన్ని పొంది గర్భిణీలు బాలింతలు గర్భస్థ శిశువులకు పిల్లలకు ఎంతగానో ఈ పౌష్టికాహారం ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరు పౌష్టికాహారాన్నిపొందాలని ఉద్దేశంతో పౌష్టికాహారం తో పాటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని వేదిక మీద నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు అంగన్వాడి సెంటర్ లో నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమాలు పిల్లల వయసుకు తగినటువంటి బరువు ఉన్నారా అని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సామాజిక అరోగ్య అధికారి మాలోతు బిచ్చు నాయక్, గొట్టే అరుణ కుమారి, సూపర్ వైజర్ రామచంద్ర, పార్వతీ, సుమ, క్రాంత బాయి, చిలకమ్మా పాల్గొన్నారు.

# వ్యాపారంలోనే కాకుండా సేవలోను ముందుంటాం



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 22 : బట్టల వ్యాపారం లోనే కాదు సేవలోనూ ముందుంటామని మాలో ఎవరికైనా ఆపద వస్తే ఆదుకునేందుకు వెనుకాడమని క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గండూరి శంకర్, పట్టణ అధ్యక్షులు గండూరి కృపాకర్ లు అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన బట్టల వ్యాపారి సంగిశెట్టి ఉమా పట్టణంలోని ప్రధాన రహదారిపై కనకదుర్గ క్లాత్ స్టోర్స్ నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు మెడకు గాయమై కోమాలోకి వెళ్ళింది. ఇటీవల ఆమె తేరుకొని బట్టల షాపు ను కోల్పోయి ఆర్థికంగా చితికిపోయి కొత్త బస్టాండ్ రహదారిపై పూల బండి నిర్వహిస్తుంది. దీంతో విషయం తెలుసుకున్న పట్టణ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ గండూరి కృపాకర్ జిల్లా క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి శంకర్ కి విషయం తెలియజేయడంతో బట్టల వ్యాపారులంతా కలసి 36 వేల రూపాయలను సేకరించారు. అట్టి ఆర్థిక సహాయాన్ని బుధవారం బాధితురాలు సంగిశెట్టి ఉమ కు అందజేసే మాట్లాడారు. బట్టల వ్యాపారం నిర్వహిస్తూ ప్రమాదానికి గురై ఆర్థికంగా నష్టపోయిన ఉమ కుటుంబాన్ని ఆదుకునేందుకు సహకరించిన సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. క్లాత్ మర్చంట్స్ వ్యాపారులంతా వ్యాపార దృక్పథంతోనే కాకుండా సేవా దృక్పథంతో ఆలోచించి ఆర్థిక సహాయం అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ నాయకులు శింగిరికొండ ప్రదీప్, అనంతుల రాజేశ్వర్, మొరిశెట్టి కోటేశ్వర్ రావు, ఎలగందుల సుదర్శన్, ఎలగందుల వెంకటేశ్వర్లు, తేలుకుంట్ల చంద్రశేఖర్, గుంటి మధుసూదన్ రావు, గంచి మహేందర్, పెండెం రామ్మూర్తి, దాసరి రమేష్, చెరుకు కరుణాకర్, పారెపల్లి సంధ్యారాణి, అరుణ తదితరులు ఉన్నారు.

# దురాజ్ పల్లి జాతర టెండర్ల ప్రక్రియ



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 22 : దురాజ్ పల్లి లింగమంతుల స్వామి జాతర సందర్భంగా సూర్యాపేట వారు పిలిచిన ఎగ్జిబిషన్, చిరు దుకాణంల కాళిస్థలం, మిఠాయి, స్వీట్స్, వరి పేలాలు, బొంగులు, చెరుకు గడలు, జాతర చుట్టూ విద్యుత్ సరఫరా కు టెండర్లు పిలువగా అట్టి టెండర్లను టెండరు దార్ల సమక్షంలో మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ టెండర్ బాక్స్ లను ఓపెన్ చేశారు. ఎగ్జి బిషన్ ఐటమ్స్ 15 దరఖాస్తులు జారీ చేయగా 7 మెంబర్స్ టెండర్లు సమర్పించగా 35 లక్షల 35 వేలకు తండ నాగేందర్, అత్యధిక రేటు రూ.35,50,000/-లకు ఎల్. గోపాల్ కృష్ణా టెండర్ దక్కించు కున్నారు. చిరుదుకాణములు, కాళీ స్థలం లకు 9 మంది కి దరఖాస్తులు జారీ చేయగా 5 మెంబర్స్ టెండర్లు సమర్పించగా రూ 24,04,650/-లకు మామిడి కిరణ్ టెండర్ దక్కించు కున్నారు,మిఠాయి స్వీట్లకు 8 దరఖాస్తులజారీ చేయగా 4 మెంబర్స్ టెండర్లు సమర్పించగా రూ 6,60,000/- లకు ఎం.ఏ.వాజిద్ మియా టెండర్ దక్కించుకున్నారు, మిఠాయి , స్వీట్లకు 8 దరఖాస్తులు జారీ చేయగా 4 గురు టెండర్ సమర్పించారు కానీ అంచనా రేటు రూ 3,30,000/- ల కంటే తక్కువ రేటు కోట్ చేసినందున రీకాల్ టెండర్ పిలవడం జరుగుతుంది,వరీ పేలాలు బొంగులకు 5 దరఖాస్తులు జారీచేయగా 2 మెంబర్స్ టెండర్ వేయగా రూ1,80,000/- లకు ఎండీ నశీరుద్ధీన్ టెండర్ దక్కించు కున్నారు, అదే విధంగా జాతర చుట్టూ విద్యుత్ సరఫరా కు 2 దరఖాస్తు లు జారీ చేయగా 1 మెంబర్ టెండర్ సమర్పించి మొండికత్తీ జానకి రాములు 89,000/- లకు టెండర్ ను దక్కించు కున్నారు.. 2022-2023 జాతరలో మున్సిపాల్టీకి టెండర్ల మీద ఆదాయం రూ 56,43,754/ రాగ ఈసారి రూ 68,83,650/- మున్సిపాల్టీకి సమకూరనుంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరి ఇన్స్పెక్టర్ సారగండ్ల. శ్రీనివాస్, ఎండి.గౌసుద్దీన్, ఎ స్.ప్రసాద్, ఇండ్ల మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 22 : జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారత కేంద్రం ఆద్వర్యం లో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం సమీకృత జిల్లా కార్యలయ సముదాయం లోని కలెక్టర్ చాంబర్ లో "బేటి బచావో బేటి పడావో" పోస్టర్స్ ని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి ఆవిష్కరించారు. జనవరి 22, 2025 నుండి మార్చి 8, 2025 మహిళా దినోత్సవం నాటి వరకు ఆడపిల్లల ప్రాముఖ్యత గురించి తెలియజేయడానికి గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతి ఆడపిల్ల పేరు మీదుగా మొక్కలు నాటించడం, గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చట్టం గురించి అవగాహన కార్యక్రమాలు, ఆడపిల్లలకు ఆటల పోటీలు నిర్వహించడం, జెండర్ సమానత్వం గురించి అవగాహన కార్యక్రమాలు, గత సంవత్సరం ప్రథమ స్థాయిలో ఉత్తీర్ణత సాధించిన మొదటి 10 మంది విద్యార్థినులకు గణతంత్ర దినోత్సవం జనవరి 26 సందర్భంగా సన్మాన కార్యక్రమం, ఇతరత్రా అంశాల గురించి పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్థులకు, గ్రామ స్థాయి నుండి మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం బేటి బచావో బేటి పడావో యొక్క ముఖ్య ఉద్దేశం. ఆడపిల్లల్ని పుట్టనిద్దాం-ఆడపిల్లల్ని రక్షిద్దాం-ఆడపిల్లల్ని చదవనిద్దాం-ఆడపిల్లల్ని అన్ని రంగాలలో ప్రోత్సహిద్దాం. అనే నినాదంతో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీకాంత్ రెడ్డి, సూపరింటెండెంట్ విజిత, జిల్లా మహిళా సాధికారత కేంద్రం మిషన్ కోఆర్డినేటర్ వాసవి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రాచకొండ పోలీస్ కమిషనరేట్ వార్షిక స్పోర్ట్స్ మీట్-2025 క్రీడా పోటీలు ఈరోజు ఘనంగా ముగిశాయి. ఈ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ఇంటెలిజెన్స్ డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లలతో కూడుకున్నదని తమ కర్తవ్య నిర్వహణలో భాగంగా రేయింబవళ్లు పనిచేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. క్రీడలు వ్యక్తుల మానసిక శారీరక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగపడతాయని, ఈ క్రీడా పోటీల నిర్వహణ ద్వారా పోలీసులు రెట్టించిన ఉత్సాహంతో పనిచేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. పోలీసులు స్వతః సిద్ధంగా చక్కటి ఫిట్ నెస్ తో క్రీడా సామర్థ్యం కలిగి ఉంటారని, 1956 జాతీయ ఫుట్ బాల్ జట్టులో ముగ్గురు హైదరాబాద్ పోలీసు అధికారులు ఉండడం మనకు గర్వకారణం అని గుర్తు చేసారు. విధి నిర్వహణలో బిజిగా ఉన్నప్పటికీ వారానికి కనీసం మూడు గంటల పాటు క్రీడలకు సమయం కేటాయించాలని సూచించారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ శాంతిభద్రతల నిర్వహణలో మరియు నేర నియంత్రణలో జాతీయ స్థాయిలో అగ్రస్థానంలో ఉందని మరింత అంకిత భావంతో పనిచేస్తూ ఆ మంచిపేరును కొనసాగించాలని సూచించారు. ఈ ముగింపు వేడుకలలో రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ మూడు రోజులపాటు సాగిన రాచకొండ పోలీస్ కమిషనరేట్ స్పోర్ట్స్ మీట్ లో పాల్గొన్న అన్ని జట్లను మరియు విజేతలను అభినందించారు. తమ విధి నిర్వహణలో భాగంగా ఎన్నో రకాల ఒత్తిళ్లను ఎదుర్కొంటూ సమర్థవంతంగా శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్న పోలీసులకు మానసికోల్లాసాన్ని అందించే లక్ష్యంతో ఈ రాచకొండ పోలీస్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. రాచకొండ అన్ని జోన్లు మరియు వివిధ పోలీసు విభాగాల నుంచి 25 క్రీడా విభాగాల్లో మొత్తం ఎనిమిది జట్లు, 1000 మంది పోలీసు క్రీడాకారులు క్రికెట్, వాలీబాల్, ఫుట్ బాల్, రన్నింగ్, చెస్, బ్యాడ్మింటన్ వంటి పలు రకాల ఇండోర్ మరియు ఔట్ డోర్ క్రీడా పోటీలలో పాల్గొన్నారని తెలిపారు. పోలీసు సిబ్బందితో పాటు రాచకొండ కమిషనరేట్ మినిస్టీరియల్ సిబ్బంది ఈసారి కూడా ఉత్సాహంగా ఈ క్రీడాపోటీలలో అభినందనీయం అని పేర్కొన్నారు. శాంతిభద్రతల నిర్వహణలో సిబ్బందికి నాయకత్వం వహించడంతోపాటు వారి సంక్షేమానికి కూడా అధిక ప్రాధాన్యం ఇస్తామని ఈ సందర్భంగా ప్రత్యేకంగా పేర్కొన్నారు. క్రీడా పోటీలలో పొందిన ఆనందంతో సిబ్బంది మరింత ఉత్సాహంతో మరింత సమర్థవంతంగా పని చేయాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపి మల్కాజ్గిరి పద్మజ, డిసిపి యాదాద్రి రాజేష్ చంద్ర, డిసిపి ఎల్బీనగర్ ప్రవీణ్ కుమార్, డిసిపి క్రైమ్ అరవింద్ బాబు, డిసిపి మహేశ్వరం సునీత రెడ్డి, డిసిపి ఎస్ఓటి 1 రమణారెడ్డి, డిసిపి ఎస్ఓటి 2 మురళీధర్, డీసీపీ ట్రాఫిక్ 1 మల్లారెడ్డి, డీసీపీ ట్రాఫిక్ 2 శ్రీనివాస్, డిసిపి అడ్మిన్ ఇందిర, డీసీపీ సైబర్ క్రైమ్ నాగలక్ష్మి, డిసిపి ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, పలువురు అదనపు డీసీపీలు, ఏసిపిలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అయోధ్య శ్రీ రాముని ప్రతిష్ట

## -సిద్దిపేట లో శ్రీరాముని కళ్యాణం.

## -మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 22 : సిద్దిపేట సుభాష్ రోడ్డు లో గల హనుమాన్ దేవాలయం లో జరిగిన శ్రీ సీతా రామ చంద్ర స్వామి కళ్యానోత్సవం లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మాట్లాడుతు శ్రీరాముని కళ్యాణం వైభవంగా నిర్వహించారని, ఈరోజు గొప్ప సుదీనం అయోధ్య శ్రీ బాలరాముని ప్రతిష్ట జరిగిన రోజు మన సిద్దిపేట లో శ్రీరాముని కళ్యాణం జరగడం చాలా సంతోషం గా ఉంది.. ఎంతో పుణ్యం గా భావిస్తున్ననన్నారు.. శ్రీ రాముని కృప తో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.. శ్రీరాముని దయ దీవెన మన అందరి పై ఉండాలని సీతా రామచంద్ర స్వామి ని వేడుకున్నారు.. గొప్ప గా అంగరంగ వైభవంగా కళ్యానోత్సవం నిర్వహించిన నిర్వహకులను అభినందించారు.



# మంత్రి సహకారంతో సిసి రోడ్డు



హుస్నాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 22 : సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తంగళ్లపల్లి గ్రామం లో 10 లక్షల రూపాయల తో అంబేద్కర్ కాలని లో మాన్యం లో సిసి రోడ్డు పనిని ప్రారంభోత్సవం చేసుకున్నారు. రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో ఈ రోడ్డును వేసుకుంటున్నామని గ్రామస్తులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కోహెడ మండలం కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు మంద ధర్మయ్య,మార్కెట్ కమిటీ చైర్మెన్ నిర్మల ,వైస్ చైర్మెన్ తిరుపతి రెడ్డి,తాజా మాజీ సర్పంచ్ పాము నాగేశ్వరి,గ్రామ శాఖ అద్యక్షులు బోయిని సంపత్,కార్యదర్శి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పులి ఏ ఈ సాయి,మండల నాయకులు జయరాజ్ బందెల బాలకిషన్, పాము శ్రీకాంత్ పిల్లిసత్యనారాయణ గౌడ్,అర్షనపల్లిముని,బత్తినిసంపత్,బుర్ర రవి, ఎల్లయ్య, లింగం, సంతు,గ్రామ ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు బ్రెడ్. బిస్కెట్లు పంపిణీ



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 22 : పుట్టినరోజు జరుపుకునే ప్రతి ఒక్కరు అనాథలకు, దివ్యాంగులకు అనాథ ఆశ్రమల ద్వారా తమ వంతు సహకారం అందించాలని లకుమారపు పద్మజ అన్నారు. బుధవారం తన కుమారుడు లకుమారపు సంతోష్ జన్మదిన సందర్భంగా ఆలేటి అనాధాశ్రమం, అపూర్వ దివ్యాంగుల పాఠశాలలో, అంగన్వాడి కేంద్రాలలో అనాథలకు బ్రెడ్. బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగ పట్టణ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యురాలు లకుమారపు పద్మ మాట్లాడుతూ అనాథలు దివ్యాంగుల మధ్య తన కుమారుని జన్మదిన, వేడుకలు వీరి మధ్య చేసుకోవడం ఎంతో తృప్తిగ ఉందన్నారు. అనాధాశ్రమంలో, బదురుల పాఠశాలలో ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ప్రతి ఒక్కరు తమ జన్మదినాన్ని వీరి మధ్య చేసుకోవడం వలన వారం మానసికంగా ధైర్యవంతులవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొక్కల శేఖర్, ప్రధాన కార్యదర్శి శంకర్, సీనియర్ ఫోటోగ్రాఫర్ మదర్ బాయ్, స్టార్ స్టూడియో, వెలుగు శీను, నందిపాటీ సైదులు, ఆర్కే నాయుడు, సూర్యాపేట పట్టణ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ నజీర్, వీరస్వామి రామాచారి, విశాల్ రమేష్, సమీర్, శేఖర్, శరత్ సక్సేన తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాల కూల్చివేత

మొదటిపేజీ తరువాయి...

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి22 : ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ హల్ చల్ చేశారు. జీహెచ్ఎంసీ చేపట్టిన అక్రమ నిర్మాణాల కూల్చివేతలను ఎమ్మెల్యే అడ్డుకున్నారు. చింతల్ బస్తీలో పలు నిర్మాణాలను అక్రమాలుగా జీహెచ్ఎంసీ గుర్తించింది. అయితే తనకు సమాచారం ఇవ్వకుండా ఎలా చర్యలు తీసుకుంటారని దానం మండిపడ్డారు. కూల్చివేతల ఆపకుంటే జేసీబీ ముందు కూర్చుంటానంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్‌పై, టౌన్ ప్లానింగ్ అధికారులపై ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. అయితే అధికార పార్టీ ఎమ్మెల్యే కూల్చివేతలను అడ్డుకోవడంతో దానం వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సిఎం వచ్చే వరకు కూల్చివేతలు ఆపాలని జీహెచ్ఎంసీ అధికారులకు ఎమ్మెల్యే దానం నాగేందర్ వార్నింగ్ ఇచ్చారు. నోటీసులు లేకుండా ఎలా కూల్చివేతలు చేస్తారు. కూల్చివేతలు ఆపకపోతే లాండ్ ఆర్డర్ ప్రాబ్లం క్రియేట్ చేస్తా. ఎక్కడినుంచో బతకడానికి వచ్చి మమ్మల్ని బతకనివ్వరా? కూల్చివేతల ఆపకపోతే బండి ముందు కూర్చుంటా. నా వెంట వస్తే 100 అక్రమ కట్టడాలు చూపిస్తా.. ముందు అవి కూలకొట్టండి. సీఎం సిటీకి వచ్చిన తర్వాత మాట్లాడతా రెండు రోజులు కూల్చివేతలు ఆపండి' స్టాం÷-రగ్‌గా వార్నింగ్ ఇవ్వడం ఇప్పుడు సంచలనంగా మారింది.

# ఇంకెన్నాళ్లు ఇలా దరఖాస్తుల జాతర

మొదటిపేజీ తరువాయి...



సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి22 : దరఖాస్తుల పేరుతో ప్రజల ఉసురు ఎందుకు పోసుకుంటున్నారు? ప్రజల డబ్బులు ఎందుకు వృధా చేస్తున్నారని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు ప్రశ్నించారు. ప్రజలు ఎన్నిసార్లు ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టాలి?



దరఖాస్తు పెట్టిన ప్రతిసారి 30, 40 రూపాయలు ఖర్చు అవుతుందని, ప్రజాపాలనలో అప్లికేషన్ పెట్టాం, మీ సేవలో అప్లికేషన్ పెట్టాం, ఇప్పుడు మళ్లీ గ్రామసభల్లో అప్లికేషన్ పెట్టుకున్నామని ప్రజలు అంటున్నారని, ప్రజాపాలన కార్యక్రమంలో తీసుకున్న దరఖాస్తులను ఆన్ లైన్ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఆన్ లైన్ దరఖాస్తులు కట్టగట్టి పక్కకు పడేయడం వల్ల మళ్ళీ మళ్ళీ దరఖాస్తులు పెట్టుకునే పరిస్థితి ఏర్పడిందని ధ్వజమెత్తారు. సిద్దిపేట పట్టణం గాడిచర్లపల్లి 15వ వార్డ్ లో నిర్వహించిన గ్రామ సభలో మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. ప్రభుత్వం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. నిర్బంధాల మధ్య గ్రామసభలు నిర్వహిస్తున్నారని, ఎలక్షన్ల ముందు అందరికీ పరమాన్నం పెడుతామన్నారని, ఇప్పుడు అందరికీ పంగనామాలు పెడుతున్నారని ధ్వజమెత్తారు. రుణమాఫీపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని, ఎంతమంది రైతులకు రుణమాఫీ జరిగిందో ప్రభుత్వం చెప్పాలని హరీష్ రావు నిలదీశారు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ప్రభుత్వాన్ని చీమ కుట్టినట్లయినా లేకపోవడం దుర్మార్గమని దుయ్యబట్టారు. ఎగవేతల సిఎం రేవంత్ రెడ్డి, కోతల రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు కోతలు ఎన్నికల తర్వాత ఎగవేతలు అని చురకలంటించారు. రేవంత్ రెడ్డికి నిజాయితీ ఉంటే, చిత్తశుద్ధి ఉంటే యాసంగి వానకాలానికి కలిపి రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏడాదికి ఐదు లక్షల ఇల్లు కడతామని హామీ ఇచ్చారని, ఏడాది పూర్తయిందని ఒక్క ఇల్లయిన ప్రభుత్వం కట్టిందా? అని అడిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చిన ఇల్లులే తప్ప కట్టిన ఇళ్ళు లేవని హరీష్ రావు ఎద్దేవా చేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఎస్సి, ఎస్టిలకు ఇల్లు కట్టుకునేందుకు ఆరు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కోటిమంది కూలీలు ఉంటే కోతలు పెట్టి ఆరు లక్షల మందికి మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వడం సరికాదన్నారు. ప్రతి మహిళకు కాంగ్రెస్ ప్రభుత్వం 30 వేల రూపాయలు బాకీ పడిందని, 13 నెలలు అవుతున్నా ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదన్నారు. రేవంత్ రెడ్డి అవ్వాతాతలకు 4000 పెన్షన్ ఎప్పుడు ఇస్తావని ఆయన ప్రశ్నించారు. రైతు భరోసా వానకాలం, యాసంగికి కలిపి 15వేల రూపాయలు ఇవ్వాలని కోరుతున్నామని, వ్యవసాయ కూలీలందరికీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలన్నారు.

# రెండో రోజు రాష్ట్రంలో విజయవంతంగా గ్రామసభలు

## గ్రామ సభల్లో పాల్గొన్న పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు

## 60 శాతం గ్రామ/ వార్డు సభలు విజయవంతగా పూర్తి

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి22 : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామ సభలు విజయవంతంగా కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. బుధవారం వరకు రాష్ట్ర వ్యాప్తంగా 60 శాతం గ్రామ/ వార్డు సభలు, 9844 గ్రామాలలో విజయవంతంగా నిర్వహించారు. ఈ గ్రామ సభలలో ఆ నాలుగు పథకాలకు సంబంధించి ఇప్పటి వరకు 10 లక్షల 9 వేల 131 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ణతంత్ర దినోత్సవం సందర్భంగా జనవరి 26వ తేదీ న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డుల పథకాలను లాంఛనంగా ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు గాను గ్రామాలలో, పట్టణ ప్రాంతాలోని వార్డులలో సభలను ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరిస్తోంది. ఈ సభలలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొని తమ దరఖాస్తులను అధికారులకు అందచేస్తున్నారు. ఈనెల 21 నుండి 24 వరకు కొనసాగే ఈ గ్రామ సభలలో భాగంగా రెండోవ రోజు బుధవారం 3608 గ్రామ సభలు, 1055 వార్డు సభలు మొత్తం కలపి 4663 గ్రామ/వార్డు సభలు విజయవంతంగా జరిగాయి. రాష్ట్రంలోని రూరల్ ఏరియాలలో 12,914 గ్రామ సభలు, పట్టణ ప్రాంతాల్లో 3484 వార్డ్ సభలు, మొత్తం 16,398 గ్రామ, వార్డు సభలు నిర్వహించాల్సి ఉన్నది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో రాష్ట్ర మంత్రులు గ్రామ సభల్లో పాల్గొన్నారు. రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజక వర్గంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభలలో పాల్గొన్నారు.

## కార్యక్రమాలకు శంకుస్థాపన



ఖమ్మం, యదార్థవాది ప్రతినిధి, జనవరి 22 : నిజమైన అర్హులను ఎంపిక చేసేందుకే మళ్ళీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహిస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలం మోటపురం, కోరట్లగూడెం, కోనాయిగూడెం, పైనంపల్లి, అప్పలనర్సింహాపురం, కట్టుకాచారం, కొంగర, బుద్దరాం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు జాబితాలో పేర్లు రాకపోతే ఎవరూ కూడా అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. వారి కోసమే మళ్లీ ఈ గ్రామ సభలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నాలుగు రోజులు పాటు విడతల వారీగా ఆయా గ్రామాల్లో జరిగే గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకునే వారిలో నిజమైన అర్హులు ఉంటే వారికి వెంటనే పథకాలను అందించడం జరుగుతుందన్నారు. రెచ్చగొట్టే మాటలను ఈ ప్రభుత్వం పట్టించుకోదని చిత్తశుద్ధితో పనిచేయడమే ఈ ప్రభుత్వానికి తెలుసన్నారు. అర్హులైన ప్రతి పేదవానికి ఈ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండల గ్రామాల్లో ఇప్పటికే దాదాపుగా అన్ని రకాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, మద్దినేని బేబి స్వర్ణ కుమారి, ఆర్డీవో నర్సింహారావు, స్పెషల్ ఆఫీసర్ రమేష్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల, యదార్థవాది ప్రతినిధి, జనవరి 22 : పత్రికలు ప్రజల పక్షాన ఉండి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా వారధిగా పని చేయాలని తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తా సమీపంలో గల నార్త్ ఇన్ హోటల్ లో తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐ. జె. యు.) మంచిర్యాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజాస్వామ్యం - మీడియా బాధ్యత పై నిర్వహించిన సెమినార్ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు నగునూరి శేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రూపిరెడ్డి ప్రకాష్ రెడ్డి, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు డేగ సత్యం, ప్రధాన కార్యదర్శి పింగిలి సంపత్ రెడ్డి, కోశాధికారి కేశెట్టి వంశీకృష్ణ, యూనియన్ ప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ మాట్లాడుతూ పత్రికా స్వాతంత్రాన్ని రాజ్యాంగ పుటలలో బంధించవద్దని, ప్రజల పక్షాన నిలిచి వారి సమస్యల సాధన దిశగా తోడ్పాటు అందించాలని అన్నారు. సమాజంలో జరుగుతున్న ప్రతి విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని, రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాలలో ప్రజలను చైతన్యపరచాలని తెలిపారు. సమాజానికి జర్నలిస్టు డాక్టర్ వంటి వాడని, దెబ్బతిన్న సమాజాన్ని ఆరోగ్యంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత జర్నలిస్టులపై ఉందని అన్నారు. ప్రభుత్వం, అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు చేసే ప్రజా వ్యతిరేక ధోరణిని ఎలాంటి పక్షపాతం లేకుండా పారదర్శకంగా ప్రజలకు వివరించి సమాజాన్ని తీర్చిదిద్దుదామని అన్నారు. దేశంలో ప్రెస్ అకాడమీ ఏర్పాటు అయినప్పుడు సంస్థలో ఉన్న సభ్యులు తరువాత ప్రధానమంత్రి, రాష్ట్రపతి, అత్యున్నత న్యాయస్థానానికి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి సమాజానికి



తమదైన శైలిలో సేవలు అందించారని తెలిపారు. కార్మిక రంగాలలో శ్రమించే కార్మికుల మాదిరిగా పని గంటల విధానానికి అతీతంగా ఎల్లవేళలా సమాజ శ్రేయస్సులో తమ వంతు బాధ్యత నిర్వహిస్తారని అన్నారు. ప్రతి జర్నలిస్ట్ పత్రిక విలువలను కాపాడడంలో తమ వంతు నైతిక బాధ్యత వహించాలని, సమాజంలో జరిగే చెడును తెలియజేయడం, నిలిపివేయడం, అవాస్తవాలను ప్రదర్శించడం అంశాలపై వ్యక్తిగత పరిశీలన జరుపుకొని సమాజానికి మేలు చేయాలని అన్నారు. వార్తలలో అవస్తవాలతో గౌరవం సన్నగిల్లుతుందని, స్తబ్దత లేని ప్రవర్తనతో వ్యవహరించవద్దని అన్నారు. 2007 సంవత్సరంలో జర్నలిస్టుల వేతన సంఘం ఏర్పాటు చేసి 2010 సంవత్సరంలో అమలుకు సిఫార్సు చేయడం జరిగిందని, 2011 సంవత్సరంలో నోటిఫికేషన్ అమలుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, ఇందులో 12 రకాల వేతనాలను నిర్ధారించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం, న్యాయం, అధికారాలలో నెలకొన్న అవినీతిని ఎత్తి చూపేది మీడియా మాత్రమేనని, మీడియాపై జరుగుతున్న దాడుల గురించి ప్రతి జర్నలిస్టు కచ్చితంగా ఆలోచించి సరైన నిర్ణయంతో ముందుకు సాగాలని తెలిపారు. రాజ్యాంగంలో పేర్కొన్న ఆర్టికల్ 19-1 ఎ ప్రకారం అందించిన పత్రిక స్వేచ్ఛను సమర్థవంతంగా వినియోగించుకుని సమాజ శ్రేయస్సు దృష్ట్యా వర్కింగ్ జర్నలిస్టులుగా తమదైన ముద్ర వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి జె. శారద, యూనియన్ ప్రతినిధులు, జిల్లా పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

### ఆటోలకు అభయ క్యూఆర్ కోడ్, డ్రైవర్లుకు

# ప్రమాద భీమా

**-ప్రయాణికులకు ఆటోలో సురక్షితంగా ప్రయణిస్తున్నామనే నమ్మకం కలిగించాలి**

**-ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, పరిమితి లోపు ప్రయాణికులను ఎక్కించుకోవాలి**

**-జిల్లా ఎస్పీ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**





రాజన్న సిరిసిల్ల, యదార్థవాది ప్రతినిధి, జనవరి 22 : రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆటోలకు అభయ క్యూఆర్ కోడ్, డ్రైవర్లుకు ప్రమాద భీమా పత్రాలు అందజేసిన జిల్లా ఎస్పీ. ప్రయాణికుల సురక్షిత, భద్రత కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న ప్యాసింజర్ వాహనాలకు మొదటి దశలో 4000 వాహనాలకు అనుసంధానం చేయడం జరిగిందని, రెండవ దశలో కొత్తగా 800 వాహనాలకు అభయ యాప్ క్యూఆర్ కోడ్ ని అనుసంధానం చేయడంతో పాటు అభయ యాప్ తో వాహనాల డ్రైవర్లకు 50 రూపాయలతో యాక్సిడెంట్ డెత్ కు లక్ష రూపాయల ఇన్సూరెన్స్ వచ్చేలా ఒక సంస్థతో అనుసంధానం చేసి ప్రమాద భీమా పత్రాలు అందించడం జరిగిందని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. వివిధ ప్రాంతాల నుండి జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ పట్టణంతో పాటు వివిధ ప్రాంతాలకు అనునిత్యం వేలాది మంది ప్రయాణికులు వస్తారని వారి రక్షణ దృష్ట్యా జిల్లాలో మొదట దశలో 4000 ప్యాసింజర్ వాహనాలకు అభయ యాప్ మై ఆటో ఇస్ సేఫ్ అనే క్యూఆర్ కోడ్ అనుసంధానం చేయడంతో పాటు, ప్రమాద భీమా అందించడం జరిగిందని, రెండవ దశలో జిల్లాలో కొత్తగా 800 వాహనాలకు క్యూఆర్ కోడ్ అనుసంధానం చేయడంతో పాటుగా అభయ యాప్ తో వాహనాల డ్రైవర్లకు 50 రూపాయలతో యాక్సిడెంట్ డెత్ కు లక్ష రూపాయల ఇన్సూరెన్స్ వచ్చేలా ఒక సంస్థతో అనుసంధానం చేసి ప్రమాద భీమా పత్రాలు అందించడం జరిగిందని దీనిని ప్రతి సంవత్సరం 50 రూపాయలతో రిన్యువల్ చేసుకోవాలన్నారు. ప్రయాణికులు ఆటోలో ప్రయాణిస్తున్న సమయంలో ఆసురక్షితంగా భావించే ఏదైనా పరిస్థితిని సంఘటనలను ఎదుర్కొన్నపుడు ఆటోకి ముద్రించిన "క్యూ అర్ కోడ్"ను స్కాన్ చేయాలని స్కాన్ చేయగానే వెంటనే డ్రైవర్ ఫోటో, వివరాలతో పాటుగా వాహనంకి సంబంధించిన వివరాలు వస్తాయి స్కాన్ చేసిన వ్యక్తి ఫోన్ నెంబర్ యాప్ లో ఎంట్రీ చేసి ట్రేస్ ద లోకేషన్ అని ఎంట్రీ చేయగానే వాటితో పాటుగా ఎమర్జెన్సీ కాల్, ఎమర్జెన్సీ కంప్లైంట్ ఆప్షన్స్ రావడం జరుగుతుందన్నారు. ఎమర్జెన్సీ కాల్ లేదా టెక్స్ట్ రూపంలో స్పందించినప్పుడు ప్రయాణికులు ప్రయాణిస్తున్న ప్యాసింజర్ వాహనం యొక్క లైవ్ లొకేషన్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ కి వెళ్తుంది ఆటోలో ఎక్కినప్పటి నుండి దిగేంతవరకు కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా మానిటర్ చేయడం జరుగుతుంది. కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా సమీపంలో ఉన్న పోలీసులు అక్కడికి చేరుకొని తగు రక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. ఆటోలో ఎక్కిన మహిళలు ప్యాసింజర్లు ఆటో ఎక్కే ముందు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసుకోవాలి ఆటో డ్రైవర్ వివరాలు నెంబర్ తో యుక్తంగా వస్తాయి ఆటోలో ఏదైనా విలువైన వస్తువులు మరిచిపోతే వెంటనే ఆటోను ట్రేస్ అవుట్ చేసి అప్పగించడానికి వీలుంటుంది. గతంలో ఆటో డ్రైవర్ ఏదైనా పోలీస్ కేసులో ఇన్వాల్వ్మెంట్ అయి ఉంటే క్యూఆర్ కోడ్ స్కాన్ చేయగానే థిస్ ఆటో నాట్ సేఫ్ అనే రెడ్ సిగ్నల్ వస్తుంది ఇది ప్రయాణికులకు సేఫ్ జర్నీ చేయడానికి చాలా ఉపయోగపడు తుంది. ఆటో డ్రైవర్లు ఏదైనా నేరాలకు పాల్పడిన చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన సిసి కెమెరాల ద్వారా కూడా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు ఆటోలో ప్రయాణిస్తున్న పుడు డ్రైవర్ ప్రయాణికులతో అసభ్యకరంగా ప్రవర్తించిన, ర్యాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, హిట్ అండ్ రన్ చేసిన ఈ అప్ ద్వారా కంప్లైంట్ చేయవచ్చు. అదేవిదంగా ప్రయాణికులు వారు ప్రయాణిస్తున్న వాహనంకి రేటింగ్ కూడా ఇవ్వవచ్చు అన్నారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ట్రాఫిక్ నియంత్రణలో భాగస్వామ్యం కావాలని, ఆటో లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ కృష్ణ, ట్రాఫిక్ ఎస్.ఐ లు రాజు, రమేష్, అభయ యాప్ సృష్టి కర్త అభిచరన్ ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది

**- పోలీస్ బందోబస్ట్ మధ్య గ్రామసభ**

**- రెండు లక్షల రుణమాఫీకి ప్రభుత్వం కట్టుబడి**

**- ఉందంటూ ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే**

నర్సంపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 22 : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు పరిచేందుకు కట్టుబడి ఉన్నదని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి అన్నారు. బుధవారం నియోజక వర్గం లోని ఆరు మండలాల్లో గ్రామ సభలు సంబంధిత అధికారులు నిర్వహించారు. నల్లబెల్లిలో జరిగిన గ్రామ సభకు శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ముఖ్య అతిధిగా హాజయినారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతాయాని అన్నారు. 26 నుంచి ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలను లబ్ది దారులకు ఎంపిక చేయడం జరుతుందని వివరించారు. అధికారులవద్ద జాబితాలేనివారు దరఖాస్తు చేసుకోవాలని సూచించ్చారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా సాగు చేస్తున్నటువంటి రైతులకే రైతు భరోసా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. భూమి లేని మీరుపేదలకు మొదటి ప్రాధాన్యత గా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఉపాధి హామీ చేసుకునే నిరుపేదలకు ఆర్థిక భరోసా ఇవ్వడం జరుగుతుందన్నారు. పది సవత్సరాల కాలంలో గత ప్రభుత్వం ఏ ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు. పోలీస్ బందోబస్ట్ మధ్య గ్రామసభ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి స్వగ్రామం నల్లబెల్లి కావడంతో పెద్ది గ్రామ సభకు వస్తున్నాడనే సమాచారం మేరకు నర్సంపేట ఏ సీ పీ ఆదేశాల మేరకు పోలీస్ లు గ్రామ సభకు భారీ బందో బస్తూ ఏర్పాటు చేశారు. రెండు లక్షల రుణమాఫీకి ప్రభుత్వం కట్టుబడి ఉంది ప్రజలకు ఇచ్చిన హామీలు ఇవ్వడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే అన్నారు. కొందరు కావాలనే రాజకీయ లబ్ది కోసం గొడవలు సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారని, 10 సవత్సరాల కాలంలో గత ప్రభుత్వం ఎన్ని లక్షల రూపాయలు రుణమాఫీ చేసిందనేది ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.

# పారదర్శకంగా ప్రజలకు ప్రభుత్వ పథకాలు అమలు చేయాలి

**అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు సంక్షేమ పథకాలు వర్తింప చేయాలి**

**సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ కొనసాగించాలి**

**ఖని 33వ డివిజన్ లో జరిగిన వార్డ్ సభలలో అధికారులను కోరిన మద్దెల దినేష్**



రామగుండం, యదార్థవాది ప్రతినిధి, జనవరి 22 : రామగుండం నగర పాలక సంస్థలోని 33వ డివిజన్ లో నిర్వహించిన వార్డు సభలో అధికారులు పాల్గొని రేషన్ కార్డులు, మరియు ఇందిరమ్మ గృహాల దరఖాస్తుల స్వీకారణ ప్రారంభించడం జరిగిందన్నారు. ఫైట్ ఫర్ బెటర్ సొసైటి అధ్యక్షులు మద్దెల దినేష్ 33డివిజన్ లోని అర్హులైన ప్రజలకు రేషన్ కార్డులవి మరియు ఇందిరమ్మ గృహాల దరఖాస్తులు వ్రాసి, మరియు కొంతమందికి అవగాహన కల్పించి ఆధికారులకు ప్రజల పక్షాన ధరఖాస్తులు అందజేయడం జరిగిందన్నారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ పథకం అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు అందేలా చర్యలు చేపట్టాలని, సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని వారు అధికారులను కోరామన్నారు. పథకాల పేరుతో ప్రజలను అయోమయానికి గురి చేయద్దు అన్నారు. గత ఏడాది వచ్చిన ప్రజా పాలన దరఖాస్తులు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు సేకరించిన సంబదించిన అధికారులు చాలవరకు అర్హులైన వారికి విడుదల చేసిన జాబితాలలో పేర్లు లేక పోవడంతో అర్హులైన ప్రజలు నిరుత్సాహానికి గురైతున్నారని, పదే పదే దరఖాస్తులు పెట్టుకుంటున్నా అర్హత జాబితాలలోకి మాత్రం మా పేర్లు రావడం లేదని వాపోయారు. ముఖ్యంగా వితంతువులు, దివ్యాంగులు, దారిద్ర దిగువ రేఖకు చెందిన వారిని, అత్యంత నిరుపేదలను గుర్తించి మెదటి ప్రాధాన్యతగా వారి అర్హత జాబితా సిద్ధం చేయాలన్నారు. ప్రభుత్వము ప్రజలకు ఇవ్వదలుచుకొన్న సంక్షేమ పథకాలు పాలకులు, అధికారులు వారి వారి ఇష్టానుసారము వారికి అనుకూలమైన వారికో లేదా నచ్చిన వారికో ఇస్తే నిజంగా అర్హులకు మొండి చెయ్యి ఇయ్యక తప్పదన్నారు.కావున దయచేసి ఈ విధానానికి స్వస్తి పలుకుతూ ప్రజాపాలనలో భాగంగా నేడు పేదలకు ఇచ్చే సంక్షేమ పథకాలు నిజంగా అర్హులకే ఇస్తూ మీ పేరును పది కాలాలపాటు పదిలాంగా తలుచుకుంటారన్నారు. పాలకుల, అధికారులు వారి పొరపాటు, అత్యుత్సాహము కారణంగా ఒక పేదవాడు ఇంకా పేదవాదుగానే మిగిలిపోవడానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా మీరే కారకులు కావద్దని విన్నవిస్తూ ఏండ్ల నుండి ఈ పథకాల కోసం అర్హులైన వారు వేచిచుస్తున్నారన్నారు.కావున పారదర్శకంగా పథకాలను అర్హులకే అమలు చేయాలని దినేష్ అధికారులను కోరారు.

# గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలి

### -మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంఢ్రి రమా సురేష్ రెడ్డి



మంథని. యదార్థవాది ప్రతినిధి, జనవరి 22 : గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలని మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మంథని పట్టణం రెవెన్యూ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన వార్డు సభలో మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి గురుకులాల ఉమ్మడి ప్రవేశ పరీక్ష గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న గురుకులాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ఉమ్మడి గురుకులాల 5వ తరగతి ప్రవేశ పరీక్షకు అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోగలరని కోరారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు ఎస్సీ ఎస్టీ బీసీ జనరల్ గురుకులాలలో 5వ తరగతి ప్రవేశ పరీక్షకు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుండి 9 తరగతిలో ఖాళీల కొరకు ప్రవేశానికి, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గౌలిదొడ్డి, అలుగునూరు సిఓఈలో 9వ తరగతి ప్రవేశానికి, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ ఖమ్మం, పరిగి ఎస్ఓఈలో ఎనిమిదో తరగతి ప్రవేశానికి, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్ స్కూల్ లో ఆరో తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆమె వివరించారు. విద్యార్థులు ఫిబ్రవరి 01 లోపు దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేసుకోవడానికి విద్యార్థి కులం సర్టిఫికెట్ నెంబర్, ఆదాయం సర్టిఫికెట్ నెంబర్, ఆధార్ కార్డు నెంబర్, బర్త్ సర్టిఫికెట్, స్టడీ సర్టిఫికెట్, ఫోటో లతో ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోగలరని సూచించారు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 23వ తేదీన ఉంటుందని గుర్తు చేశారు. గురుకులాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆమె తెలిపారు. తెలంగాణ ప్రభుత్వంలో గురుకులాలపై ప్రత్యేక శ్రద్ధ వహించిందని ఆమె వివరించారు. విద్యార్థులకు మెనూ చార్జీలు పెంచడం వల్ల పౌష్టికమైన ఆహారం అందుతున్నట్లు ఆమె తెలిపారు. అర్హత గల విద్యార్థులు గురుకులాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆమె ఆశించారు. ఈ కార్యక్రమంలో మంథని డిప్యూటీ తాసిల్దార్ గిరి, ఏడిఏ అంజని మిశ్రా, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, కౌన్సిలర్ వికే రవి, మంథని సాంఘిక సంక్షేమ గురుకుల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కొత్త రేషన్ కార్డుల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. ఇటీవలే కొత్త కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభమైంది. రాష్ట్ర వ్యాప్తంగా 6.68 లక్షల కుటుంబాలు నూతన కార్డులకు అర్హమైనవిగా ప్రభుత్వం ప్రాథమికంగా గుర్తించింది. ఈ జాబితాను 33 జిల్లాలకు పంపించింది. ఈ నెల 24 వరకు గ్రామ, బస్తీ సభలు నిర్వహించి, అభ్యంతరాల స్వీకరించనున్నారు. ఆ తర్వాత తుది జాబితా ఖరారవుతుందని అధికారులు చెబుతున్నారు.కలెక్టర్ల ద్వారా వచ్చే జాబితాల మేరకు పౌరసరఫరాల శాఖ కార్డులను మంజూరు చేయనుంది. జనవరి 26న కొత్త కార్డుల జారీ ప్రారంభం కానుంది. అయితే.. ప్రస్తుతం వచ్చిన జాబితా తమ పేర్లు లేవని చాలా గ్రామాల్లో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శులను నిలదీస్తున్నారు. దీంతో వారు గ్రామాలకు వెళ్లాలంటే భయపడే పరిస్థితి నెలకొంది.తాజాగా బి.అన్నారం గ్రామంలో ధర్నా నిర్వహించారు. 'మేము ఇచ్చాం అప్లికేషన్.. మాకేం దుకు రాలేదు రేషన్ కార్డు' అంటూ ఆ గ్రామ ప్రజలు నినాదాలు చేశారు.గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. ఒక్క బి.అన్నారం గ్రామంలోనే కాదు.. చాలా గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. అటు దరఖాస్తు చేసుకున్నవారు గ్రామాల్లోని కాంగ్రెస్ నాయకుల ఇళ్ల చుట్టూ తిరుగుతున్నారు.కొందరు క్షేత్రస్థాయి ఉంది. గతంలో ఆన్‌లైన్‌లో దరఖాస్తులు తీసుకుని పరిశీలించేవారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం కొత్త పద్ధతిని అనుసరిస్తోంది.గతేడాది నవంబరులో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేను ఆధారంగా చేసుకుంటోంది. ఆ సర్వే ద్వారా రేషన్ కార్డులు లేనివారి వివరాలను పౌరసరఫరాల శాఖ తీసుకుందికొత్త కార్డులు కావాలన్నవారి, ఇప్పటికే ఉన్నకార్డుల్లో పేర్ల నమోదుకు దరఖాస్తు చేసుకున్నవారి సమాచారాన్ని అధికారులు వడబోశారు. ఈ ప్రక్రియ తర్వాత 6,68,309 కుటుంబాలు కొత్త కార్డులకు అర్హమైనవిగా ప్రాథమికంగా గుర్తించారు. ఈకుటుంబాల్లో 11,65,052 మంది పేర్లు ఉన్నాయి. గ్రామ, బస్తీ సభల తర్వాత కొత్త కార్డులు.. అందులో లబ్ధిదారుల సంఖ్యలో హెచ్చుతగ్గులు ఉంటాయని అధికారులు చెబుతున్నారుప్రస్తుతం వచ్చిన జాబితాలో గతంలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నవారి పేర్లే ఎక్కువగా ఉన్నాయని తెలుస్తోంది. ఇటీవల నిర్వహించిన ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు తక్కువగా ఉన్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. మొత్తానికి ప్రభుత్వం మంచి చేద్దామని కొత్త రేషన్ కార్డులు జారీ చేసే ప్రక్రియను ప్రారంభిం చింది. కానీ కార్డులు రానివారు గ్రామాల్లో తిరగబడే ప్రమాదం ఉందని కాంగ్రెస్ నాయకులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 22 : హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డు ప్రాజెక్టును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్మాత్మకంగా తీసుకున్న సంగతి తెలిసిందే. హైదరాబాద్ ఔటర్ రింగు రోడ్డు గేమ్ ఛేంజర్ అయితే.. రీజినల్ రింగుం రోడ్డు సూపర్ గేమ్ ఛేంజర్ అని ప్రభుత్వ పెద్దలు చెబుతున్నారు. ఉత్తర, దక్షిణ రెండు భాగాలుగా చేపడుతున్న ఈ ప్రాజెక్టులో ఇప్పటికే ఉత్తర భాగానికి సంబంధించి టెండర్ల పక్రియ మె?దలైంది. ఇక రీజినల్ రింగు రోడ్డు చుట్టూ రీజినల్ రింగు రైల్ నిర్మించాలని రేవంత్ సర్కారు కోరుతోంది. హైదరాబాద్ రీజినల్ రింగురోడ్డుకు అనుసంధానంగా రీజినల్ రింగు రైల్వే లైనును మంజూరు చేసి త్వరతగతిన పూర్తి చేయాలని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని మోదీని కోరారు.కాగా, గతంలోనే రీజినల్ రింగు రైలుపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక అప్డేట్ ఇచ్చారు. రీజినల్ రింగు రైలు మంజూరుకు కేంద్రం రెడీగా ఉందని పలు సందర్భాల్లో వెల్లడించారు. కొత్తగా నిర్మించబోయే రీజినల్ రింగ్ రోడ్డుకు అవతల దీన్ని నిర్మించనున్నట్లు చెప్పారు. తాజాగా.. రీజినల్ రింగు రైలుకు సంబంధించిన ఫైనల్ లొకేషన్ సర్వే పూర్తి అయింది. దాని అలైన్‌మెంట్, డీపీఆర్ తయారీపై రైల్వేశాఖ వెలుపలి నుంచే వెళ్లిపోయేలా రీజినల్ రింగ్ రైల్ ప్రాజెక్టుకు ప్రణాళికను రెడీ చేస్తున్నారు. ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్డు ఓటర్ రింగు రోడ్డు నుంచి 40 కి.మీ దూరంతో నిర్మిస్తుండగా.. ఆర్ఆర్ఆర్ ఆవల దాదాపు 5 కిలోమీటర్ల దూరంలో రింగు రైలు నిర్మించేలా.. రైల్వే శాఖ లైడార్‌తో ప్రాథమిక అలైన్‌మెంట్‌ను రూపొందించింది.. రీజినల్ రింగ్ రైల్ పొడవు 394 నుంచి 420 కిలోమీటర్ల మధ్య ఉండే ఛాన్స్‌ఉంది. భూ సేకరణ ఖర్చును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరించనున్నాయి. ఈ ప్రాజెక్టులో దాదాపు 25 వరకు రైల్వేస్టేషన్లు కొత్తగా ఏర్పాటయ్యే ఛాన్స్ ఉంది.మాసాయిపేట వద్ద సికింద్రాబాద్? నిజామాబాద్ లైన్, వంగపల్లి వద్ద సికింద్రాబాద్ ?వరంగల్ లైన్, వలిగొండ వద్ద సికింద్రాబాద్? గుంటూరు రైల్వేలైన్, గుల్లగూడ వద్ద సికింద్రాబాద్? తాండూరు లైన్, గజ్వేల్‌వద్ద సికింద్రాబాద్? సిద్దిపేట లైన్‌ను, బాలానగర్ వద్ద కాచిగూడ? మహబూబ్‌నగర్ లైన్‌ను రీజినల్ రింగ్ రైల్ క్రాస్ చేయనుంది. కాగా, త్వరలోనే ఈ ప్రాజెక్టు పట్టాలెక్కే ఛాన్స్ ఉందని రైల్వే అధికా రులు చెబుతున్నారు. అదే జరిగితే తెలంగాణ ముఖ చిత్రం పూర్తిగా మారిపోనుంది. మరింత వేగంగా అభివృద్ధి జరగనుంది.

# ఆఫీసును కూల్చేసుకున్న కోమటిరెడ్డి

నల్గొండ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 22 : సంచలన వ్యాఖ్యలతో నిత్యం వార్తల్లో నిలిచే మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.. తన వైఖరితో మరోసారి చర్చనీయాంశంగా మారారు. నియోజకవర్గం లోని తన క్యాంప్ కార్యాలయాన్ని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కూల్చేసుకున్నారు. తానే స్వయంగా కూల్చేసుకోవటంపై ఇప్పుడు సర్వత్రా చర్చ నడుస్తోంది. ఇంతకూ క్యాంప్ కార్యాలయాన్ని కూల్చేసేంత అవసరం ఏమొచ్చిందనే కదా.. ఇప్పుడు డౌటనుమా నం.అందుకు పెద్ద కారణమే ఉందన్న వార్తలు వైరల్ అవుతున్నాయి. అయితే.. క్యాంప్ కార్యలయాన్ని పూర్తిగా కూల్చేయలేదు. పాక్షికంగా కూల్చేసి.. మళ్లీ నిర్మాణాన్ని కూడా మొదలుపెట్టటం గమనార్హం. అయితే.. క్యాంప్ కార్యాలయంలో కొంత భాగం కూల్చేసి.. మళ్లీ నిర్మించటం వెనుక వాస్తు సబంధమైన కారణాలున్నాయన్న టాక్ నడుస్తోంది. వాస్తు దోషం ఉందని పండింతులు సూచించటం వల్లే.. కూల్చేసి మళ్లీ వాస్తు ప్రకారం నిర్మిస్తున్నట్టు సమాచారం. వాస్తు దోషం ఉండటం వల్లే తనకు రాజకీయంగా కలిసి రావట్లేదని.. ఎదుగుదల కూడా ఉండట్లేదన్నది కూడా రాజగోపాల్ రెడ్డి నమ్ముతున్నట్టు కూడా తెలుస్తోంది. అందుకే తనకు మంత్రి పదవి దక్కట్లేదన్నది కూడా రాజగోపాల్ రెడ్డి భావన అన్న వార్తలు కూడా వినిపిస్తున్నాయి. అందుకే.. క్యాంప్ ఆఫీసులో మార్పులు చేస్తున్నట్టు సమాచారం.అయితే... కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా ఉన్న రాజగోపాల్ రెడ్డి..రేవంత్ రెడ్డి కేబినెట్‌లో మంత్రి పదవి ఆశిస్తున్నట్టు గత కొంత కాలంగా వార్తలు వైరల్ అవుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల ముందు వరకు బీజేపీ పార్టీలో ఉన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.. ఎలక్షన్ సమయంలోనే తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే.. పార్టీలో చేరే సమయంలోనే.. మంత్రి పదవికి సంబంధించిన విషయంలో కండీషన్ పెట్టారని.. అందుకు అధిష్ఠానం ఓకే అంటేనే చేరారన్న వార్తలు కూడా వచ్చాయి.అయితే.. ప్రభుత్వం ఏర్పడిన సమయంలో.. అసెంబ్లీ సమావేశాల్లోనూ.. ప్రతిపక్ష నేతలైన కేటీఆర్, హరీష్ రావు కూడా.. "నువ్వెంత మాట్లాడినా నీకు మంత్రి పదవి ఇవ్వరులే.." అంటూ ఎద్దేవా చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి.అయితే.. త్వరలోనే రేవంత్ రెడ్డి సర్కార్ కేబినెట్ విస్తరణ జరపనున్నట్టు తెలుస్తోంది. మొదటిసారి తన సోదరుడైన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వటంతో.. ఒకే ఇంట్లో ఇద్దరికి పదవులు ఇచ్చారన్నఅపవాదు వస్తుందని అధిష్ఠానం వెనకడుగు వేయగా.. ఈసారి మంత్రివర్గ విస్తరణలో మాత్రం కచ్చితంగా మంతి పదవి కావాలని రాజగోపాల్ రెడ్డి ఒత్తిడి తీసుకొస్తున్నట్టు సమాచారం. అయితే.. తనకు హోంమంత్రి పదవి కావాలని బహిరంగంగానే పలుమార్లు తన మనసులోని మాట బయపెట్టారు. కానీ.. సొంత పార్టీ నేతలే ఆయనకు మంత్రి పదవి ఇవ్వొద్దని అడ్డుపడుతున్నట్టు సమాచారం.ఈ పరిణామాలన్నింటికీ.. వాస్తు దోషం కూడా ఓ కారణంగా భావిస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో మార్పులు చేస్తున్నట్టు సమాచారం.

# దివ్యాంగ ఫించన్లపై సర్వేలు.. పరీక్షలు

విశాఖపట్టణం, యదార్థవాది ప్రతినిధి, జనవరి 22 : కూటమి ప్రభుత్వం పించన్లపైఫోకస్ చేసింది. ప్రభుత్వం 14 రకాల సామాజిక పింఛన్లు అందిస్తున్న సంగతి తెలిసిందే. తాము అధికారంలోకి వస్తే 3000 రూపాయల పింఛన్ మొత్తాన్ని నాలుగు వేల రూపాయలకు పెంచుతామని చంద్రబాబు హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆ హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే పెంచిన మొత్తాన్ని అందించారు. మూడు నెలల బకాయి తో పాటు చెల్లించారు. మరోవైపు కొత్త పింఛన్ల జారీకి సంబంధించి ప్రక్రియ ప్రారంభించారు. అయితే ఇప్పటికే అందిస్తున్న పింఛన్లలో భారీగా బోగస్ ఉన్నట్లు గుర్తించారు. ముఖ్యంగా వికలాంగుల పింఛన్లకు సంబంధించి చాలా రకాల అనుమానాలు ఉన్నాయి. తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో వికలాంగ పింఛన్లు పొందారు అన్నది ప్రధాన ఆరోపణ. దానిపై ఫోకస్ పెట్టింది కూటమి ప్రభుత్వం. బోగస్ పింఛన్లు తొలగించి కొత్త వాటిని అందిం చేందుకు కసరత్తు చేస్తోంది.రాష్ట్రవ్యాప్తంగా 18 లక్షల కు సంబంధిం చి దివ్యాంగ పింఛన్లు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. అయితే ఇందులో చాలామంది తప్పుడు వైకల్య ధ్రువపత్రాలు పెట్టి పింఛన్లు పొందుతున్నారన్నది ప్రధాన ఆరోపణ. దీనిపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు కూడా వచ్చాయి. దీంతో విచారణ చేపట్టేందుకు ప్రభుత్వం నిర్ణ యించింది. అందులో భాగంగా ప్రయోగాత్మకంగా కొన్ని సచివాల యాల పరిధిలో తనిఖీలు చేపట్టింది. దివ్యాంగ పింఛన్లలో భారీగా బోగస్ ఉన్నట్లు తనిఖీల్లో తేలింది. అందుకే ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగ పింఛన్లకు సంబంధించి తనిఖీ జరుగుతోంది. బోగస్ అని తేలితే వెనువెంటనే తొలగించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ప్రస్తుతం తనిఖీలు జరుగుతుండడంతో బోగస్ లబ్ధిదారుల్లో ఒక రకమైన ఆందోళన కనిపిస్తోందిసాధారణంగా దివ్యాంగ పింఛన్లకు సంబంధించి.. మూడు విభాగాలుగా విభజించారు. దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతూ మంచానికి పరిమితమైన వారికి ప్రభుత్వం 15000 రూపాయలు కింద పింఛన్ మొత్తాన్ని అందిస్తోంది. ప్రస్తుతం వీరిని ముగ్గురు వైద్యులతో కూడిన బృందం పరిశీలిస్తోంది. అక్కడికక్కడే వారి ఆరోగ్య వివరాలను నమోదు చేసే ప్రక్రియ సైతం కొనసాగుతోంది. అయితే చాలామంది అర్హత లేని వారికి సైతం 15 వేల రూపాయల చొప్పున పింఛన్ అందుతున్నట్లు గుర్తిస్తున్నారు. ఇంకోవైపు తీవ్ర వైకల్యంతో బాధపడుతున్న వారికి పదివేల రూపాయలు చొప్పున అందిస్తున్నారు. దీనిలో ఎక్కువ మంది అనర్హులు ఉన్నట్లు తాజాగా చేస్తున్న తనిఖీల్లో బయటపడుతోందిఇంకోవైపు వైకల్యంతో బాధపడుతున్న సాధారణ మనుషులకు 6000 రూపాయలు చొప్పున పింఛన్ అందిస్తున్నారు. అయితే ఇందులో సైతం ఎక్కువమంది బోగస్ ఉన్నట్లు తెలుస్తోంది. వీరందరికీ సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి వైకల్య నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు. గతం మాదిరిగా గుంప గుత్తిగా కాకుండా.. నిర్దిష్టమైన కొంతమందికి ముందుగానే సమాచారం ఇస్తున్నారు. వారిని ఆసుపత్రులకు తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేస్తున్నారు. అయితే వీరిలో సైతం భారీగా బోగస్ లబ్ధిదారులు ఉన్నట్లు తెలుస్తోంది. ఇదే విషయాన్ని ప్రత్యేక నమోదు ప్రక్రియ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నారుఅయితే పింఛన్ల తనిఖీప్రక్రియ మరో రెండు నెలల పాటు కొనసాగే అవకాశం ఉంది. అప్పటివరకు కొత్త పింఛన్లకు సంబంధించి జారీ ఉండకపోవచ్చు. బహుశా మార్చి నెలలో భారీగా ఉన్న ఈ బోగస్ పింఛన్ల తొలగింపు చేపట్టవచ్చు. ఇందుకు సంబంధించి అనర్హుల జాబితా కూడా ప్రకటించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. 18 లక్షల వరకు ఉన్న ఈ పింఛన్లలో సగానికి సగం బోగస్ అని ప్రచారం జరుగుతోంది. మరి ఈ తొలగింపు జాబితాలో ఎంతమంది ఉంటారో తెలియాలి

# ఎయిర్ అంబులెన్స్, కార్... రెడీ

ముంబై, యదార్థవాది ప్రతినిధి, జనవరి 22 : ఇండియా మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025 ఆటో రంగ కంపెనీలు అనేక కార్లు, స్కూటర్లు, సోలార్ ఈవీలను విడుదల చేశాయి. ఇంకా మరిన్ని కార్లను ప్రవేశపెట్టనున్నాయి. కానీ వీటన్నింటి మధ్య ఏరోస్పేస్ స్టార్టప్ కంపెనీ సరళా ఏవియేషన్ అందరి దృష్టిని ఆకర్షించింది. ఇండియా ఎక్స్‌పోలో కంపెనీ ప్రోటోటైప్ జీరో ఎయిర్ టాక్సీని ప్రవేశపెట్టింది. దీనిపై అభిమానుల్లో చాలా చర్చ




జరుగుతోంది. ఈ టాక్సీ ప్రత్యేకత ఏమిటో ఈ కథనంలో చూద్దాం.చెందిన సరళ ఏవియేషన్ కంపెనీ ఎయిర్ టాక్సీ ని ఆవిష్కరించింది. ఈ టాక్సీ గంటకు 250 కి.మీ వేగంతో ప్రయాణించగలదు. ఇది తక్కువ దూర ప్రయాణాలకు మాత్రమే అని కంపెనీ తెలిపింది. ఇది 30 కిలోమీటర్ల వరకు ప్రయాణించగలదు. గరిష్టంగా 680 కిలోల భారాన్ని మోయగలదు.సరళా ఏవియేషన్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో అడ్రియన్ ష్మిత్ మాట్లాడుతూ.. జీరో అనేది కేవలం సాంకేతిక విజయం మాత్రమే కాదు. భారతదేశంలో పట్టణ చలనశీలతను పునర్నిర్వచించాలనే మా దార్శనికతను ఇది ప్రతిబింబిస్తుంది. దీని కారణంగా రద్దీగా ఉండే ప్రాంతాల్లోని ప్రజలు తక్కువ దూరం ప్రయాణించడానికి ఎక్కువ సమయం వెచ్చించాల్సిన అవసరం ఉండదు. ఒకేసారి ఆరుగురు ప్రయాణికులు ప్రయాణించగలుగుతారు. 2028 నాటికి బెంగళూరులో ఎలక్ట్రిక్ ఫ్లయింగ్ టాక్సీలను ప్రారంభించాలని కంపెనీ యోచిస్తోందిసరళా ఏవియేషన్‌ను అక్టోబర్ 2023లో అడ్రియన్ ష్మిత్, రాకేష్ గావోంకర్, శివం చౌహాన్ స్థాపించారు. ఈ స్టార్టప్ ఇటీవల యాక్సెల్ నేతృత్వంలోని సిరీస్ ం నిధులలో 10 మిలియన్ అమెరికన్ డాలర్లను సేకరించింది. ఫ్లిప్‌కార్ట్ సహ వ్యవస్థాపకుడు బిన్నీ బన్సాల్, జెరోధా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ కూడా పాల్గొన్నారు. ఈ కంపెనీకి భారతదేశపు మొట్టమొదటి మహిళా పైలట్ సరళా థక్రాల్ పేరు పెట్టారు.బెంగళూరు తర్వాత ముంబై, ఢిల్లీ వంటి నగరాల్లో కూడా తమ ప్రాజెక్టును ప్రారంభిస్తామని సరళ ఏవియేషన్ తెలిపింది. ఇది కాకుండా తక్షణ వైద్య సేవలను అందించడానికి కంపెనీ ఉచిత అంబులెన్స్ సేవను ప్రారంభిస్తుంది.

## రాష్ట్ర లెవెల్ నుండి గోదావరిఖని కి చెందిన ఎన్ స్వర్ణలత అంగన్వాడి టీచర్ ఎంపిక

రామగుండం, యదార్థవాది ప్రతినిధి, జనవరి 22 : 76వ గణతంత్ర దినోత్సవం రాష్ట్ర లెవెల్ నుండి అంగన్వాడి టీచర్లు ఐదుగురిని ఎంపిక చేయడం జరిగింది ఎంపిక చేసిన దానిలో పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని కి చెందిన రామగుండం యు మండలంలోనికి ఎన్ స్వర్ణలత అంగన్వాడి టీచర్ ను ఎంపిక చేయడం జరిగింది గోదావరిఖనికి చెందిన అంగన్వాడీ టీచర్ స్వర్ణలత ఎంపిక పట్ల అంగన్వాడి టీచర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.





## గిరిజన హాస్టల్ వర్కర్లకు కలెక్టర్ జివో ప్రకారం వేతనాలు చెల్లించాలి

**-ఏఎన్ఏంలకు 11 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలి**

**-24 న ఛలో హైదరాబాద్ ధర్నాను జయప్రదం చేయండి**

**-జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయ ఏవో కు వినతిపత్రం**

మంచిర్యాల, యదార్థవాది ప్రతినిధి, జనవరి 22 : గిరిజన సంక్షేమ శాఖ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో బుధవారం జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయ ఏవో కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ... జిల్లాలోని గిరిజన ఆశ్రమ సంక్షేమ పాఠశాలలు,హాస్టల్స్ లలో పనిచేస్తున్న డైలీ వైస్, ఔట్సోర్సింగ్,పార్ట్ టైం వర్కర్లకు గత 3 నెలలుగా వేతనాలు రావడం లేదు.ఇప్పటి వరకు జిల్లా కలెక్టర్ జివో ప్రకారం వేతనాలు చెల్లించారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం తెచ్చిన జివో 64 ను అమలు చేయలని చూస్తున్నారు.ఆలా అమలు జరిగితే ప్రస్తుతం ఉన్న వేతనాలు కంటే చాలా తక్కువ వేతనాలు చెల్లిస్తారు. అదే విదంగా విద్యార్థుల సంక్షేమం చూసే అవుట్ ఔట్సోర్సింగ్ ఏఎన్ఎంలకు గత 11 నెలలుగా వేతనాలు చెల్లించడం లేదు. సదరు ఏజెన్సీ కాంట్రాక్టర్ ప్రభుత్వ నిబంధనల ప్రకారం 3 నెలలు వేతనాలు చెల్లించాలని ఉన్నప్పటికీ కాంట్రాక్టర్ సైతం చెల్లించడం లేదు.ఇప్పటికే పలు మార్లు జిల్లా అధికారులకు, జిల్లా కలెక్టర్ కు మరియు ఉమ్మడి జిల్లా ప్రాజెక్టు పిఓకి చెప్పిన ఫలితం లేదు. అందుకే ఛలో హైదరాబాద్ గిరిజన శాఖ కమీషనర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం చేపడుతున్నామని తెలియచేస్తున్నాం.ఈ ధర్నా కార్యక్రమానికి మంచిర్యాల జిల్లాలోని అన్ని రకాల వర్కర్లు మరియు ఏఎన్ఎంలు పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) వర్కర్స్ మరియు ఏఎన్ఎంలు రాజమణి, సుమిత్ర, భవాని, స్వప్న మహేశ్వరీ, శ్వేత, రాధ, మంధభీని,ప్రవళిక , సుజత, తదితరులు పాల్గొన్నారు.

## 28న నల్లగొండలో బీఆర్ఎస్ రైతు మహాధర్నాకు హైకోర్టు అనుమతి

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 22 : నల్లగొండ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ రైతు మహాధర్నాకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. ఈ నెల 28న నల్లగొండ క్లాక్ టవర్ సెంటర్‌లో రైతు ధర్నా నిర్వహించుకునేందుకు బీఆర్ఎస్ పార్టీకి కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రైతు ధర్నా నిర్వహించేందుకు కోర్టు అనుమతిచ్చింది. ఈ బీఆర్ఎస్ రైతు మహాధర్నాకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి, పలువురు నాయకులు హాజరు కానున్నారు. కాంగ్రెస్ సర్కార్ రైతులకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 21న నల్లగొండలో బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన రైతు మహాధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించి జిల్లా నాయకులు ఏర్పాట్లు పూర్తి చేసినప్పటికీ, జిల్లాలో గ్రామ సభలు, సంక్రాంతి రద్దీ కారణంగా బందోబస్తు ఇవ్వలేమంటూ జిల్లా పోలీసులు ధర్నాకు అనుమతి నిరాకరించారు. దీంతో బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ రైతు ధర్నా అనుమతి కోసం హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన కోర్టు.. బీఆర్ఎస్ రైతు మహాధర్నాకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

తీసుకున్నటువంటి ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు రైతు భరోసా ఇందిరా ఆత్మీయ భరోసా పథకాలు పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే పథకాలని ఈ పథకాలు అమలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రోజు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇల్లు గాని, రేషన్ కార్డులు గాని ఇవ్వని ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం అని వారన్నారు. ఇప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం 13 నెలల్లో ప్రతి పేదవాడికి అందవలసినటువంటి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు అందాలని గొప్ప నిర్ణయం తీసుకోవడం జరిగిందని వారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి అన్ని పథకాలు అందే విధంగా స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవ తీసుకొని అందరికీ అందే విధంగా చేస్తారని వారన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే ప్రతి పథకం పేదవాడికి అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని వారన్నారు. ఈ ప్రభుత్వం మీ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని కోరుకున్న ప్రభుత్వం ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం అని వారు గుర్తు చేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆదరించి ప్రతి ఒక్కరిని గెలిపించవలసిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎదురుగట్ల మాజీ సర్పంచ్ సోయినేని కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్, బత్తిని ఎల్లా గౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు వంగపల్లి మల్లేశం. బొడ్డు రాములు, మైనార్టీ సెల్ ఆదిల్ పాషా. ఎడపల్లి అనిల్, దానే కొమురయ్య. చిలుక ప్రభాకర్, హరినందన్ రెడ్డి, జైపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అశీల శేఖర్ నరేష్, చింతలపూడి రాజు, నరసయ్య ఎల్లయ్య, శ్రీకాంతు రాజు, రమణారెడ్డి గ్రామ ప్రజలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా

### -ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్, జిల్లా: ఉప్పల్: నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ గ్రామంలో 18 లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు స్థానిక కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి డీజీమ్ సతీష్ ఏ ఈ సందీప్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్ శివ గౌడ్, చక్రపాణి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబోస్ భారత స్వాతంత్ర్య సమరయోధుడు. ఒకవైపు గాంధీజీ మొదలైన నాయకులందరూ అహింసావాదం తోనే స్వరాజ్యం సిద్ధిస్తుందని నమ్మి పోరాటం సాగిస్తే బోస్ మాత్రం సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి, అది ఆచరణలో పెట్టిన వాడు. ఇతని మరణం ఇప్పటికీ ఒక రహస్యంగా మిగిలిపోయింది.

సుభాష్ చంద్రబోస్. 23 జనవరి 1897న భారత దేశంలోని ఒడిషా లోని కటక్ పట్టణం లో ఒక ధనిక కుటుంబంలో జన్మించాడు. అతని తండ్రి జానకినాథ్ బోస్ లాయరు. తీవ్రమైన జాతీయవాది. బెంగాల్ లెజిస్లేటివ్ కౌన్సిల్ కి కూడా ఎన్నికయ్యాడు. తల్లి పేరు ప్రభావతి దేవి. బోస్ విద్యాభ్యాసం కటక్‌లోని రావెన్షా కాలేజియేట్ స్కూలులోను, కలకత్తాలోని స్కాటిష్ చర్చి కాలేజిలోను, ఫిట్జ్ విలియమ్ కాలేజిలోను, ఆపై కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం (%జఖఎఎతీఱనస్త్రవ ఖఅఱజవతీంఱ్‌ఎ%)లోను సాగింది. 1920 లో బోస్ భారతీయ సివిల్ సర్వీసు పరీక్షలకు హాజరై అందులో నాలుగవ ర్యాంకులో నిలిచాడు. ఇంగ్లీషులో అత్యధిక

ప్రతిష్టాత్మకమైన ఇండియన్ సివిల్ సర్వీసు నుండి వైదొలగి భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొనరంభించాడు. భారత జాతీయ కాంగ్రెస్ యువజన విభాగంలో చురుకైన పాత్ర నిర్వహించ సాగాడు. ఒకవైపు గాంధీజీ మొదలైన నాయకులందరూ అహింసావాదం తోనే స్వరాజ్యం సిద్ధిస్తుందని నమ్మి పోరాటం సాగిస్తుంటే బోస్ మాత్రం సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి, అది ఆచరణలో పెట్టిన మహనీయుడు. ఇతని మరణం పై పలువురు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. బోసు రెండు సార్లు భారత జాతీయ కాంగ్రెస్ కు అధ్యక్షుడిగా ఎన్నికైనా గాంధీ తో సిద్ధాంత పరమైన అభిప్రాయ భేదాల వలన ఆ పదవికి రాజీనామా చేశాడు. గాంధీ యొక్క అహింసావాదం మాత్రమే స్వాతంత్ర్య సాధనకు సరిపోదని, పోరుబాట కూడా ముఖ్యమని బోసు భావన. ఈ అభిప్రాయాలతోనే ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ అనే రాజకీయ పార్టీని కూడా స్థాపించాడు. దాదాపు 11 సార్లు ఆంగ్లేయులచే కారాగారంలో నిర్బంధించ బడ్డాడు. 1939 లో రెండవ ప్రపంచ

యుద్ధం మొదలైంది. ఆంగ్లేయులను దెబ్బ తీయటానికి దీన్ని ఒక సువర్ణవకాశంగా బోసు భావించాడు. యుద్ధం ప్రారంభం కాగానే అతను ఆంగ్లేయుల పై పోరాడేందుకు కూటమి ఏర్పాటు చేసే ఉద్దేశంతో రష్యా, జర్మనీ మరియు జపాను దేశాలలో పర్యటించాడు. జపాను సహాయంతో భారత యుద్ధ ఖైదీలు, రబ్బరు తోట కూలీలు మరియు ఔత్సాహికులతో భారత జాతీయ సైన్యం ను ఏర్పాటు చేశాడు. జపాను ప్రభుత్వం అందించిన సైనిక, ఆర్థిక, దౌత్య సహకారాలతో ఆజాద్ హింద్ ప్రభుత్వం ను సింగపూర్ లో ఏర్పరచాడు. బోసు రాజకీయ అభిప్రాయాలు, జర్మనీ మరియు జపానుతో అతని మిత్రత్వం పై చరిత్రకారుల్లో భిన్నాభిప్రాయాలున్నాయి. కొందరు వీటిని విమర్శిస్తే, మరి కొందరు వాస్తవిక దృష్టితో చేసిన ప్రయత్నాలుగా బోసును అభిమానిస్తారు. అతని జీవితం లాగే మరణం కూడా వివాదాస్పదమైంది. 18 ఆగస్టు, 1945 లో తైవాన్ లో జరిగిన విమాన ప్రమాదం లో బోసు మరణించాడని ప్రకటించినప్పటికి, అతను ప్రమాదం నుంచి బయట పడి అజ్ఞాతం లోకి వెళ్ళాడని పలువురు నమ్ముతారు. జననం ఉండి మరణం లేని ఏకైక నాయకుడు నేతాజీ

# టీటీడీ వ్యవహారాలపై మౌనం ఎందుకో..



తిరుమల, యదార్థవాది ప్రతినిధి, జనవరి 22: అధికారాన్ని సమర్థంగా వినియోగించుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలమవుతుందన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. సర్కారుకి వ్యతిరేకంగా అనవసర ప్రచారం జోరుగా సాగుతున్నప్పటికీ నేతలు ఖండించలేక పోతుండటం కూటమి శ్రేణులకు మింగుడు పడటం లేదంట. తిరుమల వ్యవహారాలకు సంబంధించి వైసీపీ చేస్తున్న విమర్శలను కూటమి శ్రేణులు ఖండించ లేక పోతున్నాయి. దాంతో ప్రతి చిన్న విషయంపై రాద్ధాంతం చేస్తున్న వైసీపీ నేతల వ్యక్తిత్వాన్ని కించపరిచేలా ఆరోపణలు గుప్పిస్తుంది.టీటీడీ పాలక్కవర్గం ఏర్పడిన అరు నెలల కాలంలో తిరుమల తిరుపతి దేవస్థానం లో అనేక మార్పులు వచ్చాయి. సామాన్యుడి స్వామి దర్శనానికి పెద్ద పీట వేసారు. అదే సమయంలో వీఐపీల బ్రేక్ దర్శనాలు తగ్గించారు. మరో వైపు అన్నదానంలో మార్పులు తెచ్చారు. నాణ్యత కలిగిన భోజనాన్ని భక్తులకు పెడుతున్నారు. లడ్డూ ప్రసాద క్వాలీటి పెంచారు. సంప్రదాయ వ్యవసాయ ఉత్పత్తుల పేరుతో కేవలం వీఐపీలకు మాత్రమే పెట్టే ప్రసాదాలను సామాన్యుడి వరకు తెచ్చారు. మరో వైపు దశాబ్దాల కాలంగా ఉన్న చెత్త సమస్యపై సీరియస్‌గా స్పందించారు. పాతుకుపోయిన అధికారులపై చర్యలు తీసుకున్నారు. బ్రహోత్సవాలు విజయవంతంగా నిర్వహించారు. గరుడ సేవ నాడు ఏకంగా మూడు లక్షల మంది భక్తులకు మాడ వీధులలో స్వామి వారి దర్శన భాగ్యం కల్పించారు.అయితే ముగ్గురు అధికారుల నిర్లక్ష్యానికి వీరు అరు నెలలుగా పడిన కష్టం వృథా అయింది. వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి టోకన్ల ఇష్యూ సందర్భంగా రామానాయుడు స్కూల్ వద్ద జరిగిన తొక్కిసలాటలో అరుగురు మరణించారు. ఈ ఘటనలో వైఫల్యం క్యూలైన్ సెంటర్ల నిర్వహాణ బాధ్యతలు చూసిన టీటీడీ జేఈఓ అయిన ఐఏఎస్ గౌతమిరెడ్డితో పాటు అక్కడ టీటీడీ ఇన్ చార్జ్ గా ఉన్న డాక్టర్ హరినాథ్ రెడ్డి, డీఎస్పీ రమణ్ కుమార్ నిర్లక్ష్యం అడుగడుగనా కనిపించింది. వీరితో పాటు మరో ఇద్దరు ఐపీఎస్ అధికారులు ఎస్పీ సుబ్బారాయుడు, సీవీ అండ్ ఎస్ఓగా ఉన్న శ్రీధర్ పై బదిలీ వేటు వేశారు.మరో వైపు గతంలో లేని విధంగా ఇప్పుడు తిరుమల ప్రాంతాలలో నిరంతరం రెడ్ శ్యాండిల్ టాస్క్ ఫోర్స్.. అటవీ శాఖలు సంయుక్తంగా రెగ్యులర్ గా కూబింగ్ నిర్వహిస్తుండటంతో పెద్ద ఎత్తున స్మగ్లర్లు బయటపడుతున్నారు..గతంలో లేని విధంగా తనిఖీ లు నిర్వహించడం వల్లనే ఇది జరుగుతుందని అంటున్నారు. గతంలో తిరుమలలో పలుమార్లు గంజాయితో పాటు మాంసం, మద్యం పట్టుబడ్డాయి. అయితే వీటిపై అరోజు ఎవ్వరు మాట్లాడిన వారిపై ఎదో ఒక రంగంగా ప్రతీకార చర్యలు తీర్చుకున్నారు. కేసులు పెట్టి వేధించారు. మీడియాను సైతం కంట్రోల్ చేయాలని చూశారుచిరుత పులి దాడి విషయంలో జరిగింది కూడా అందరికీ తెలుసు.. క్యూలైన్లలోని భక్తులకు కనీసం అన్న ప్రసాదం కూడా పంపిణీ చేయలేదనే విమర్శలున్నాయి. కరోనా తర్వాత టోకెన్ లేనిదే తిరుమలలోకి ప్రవేశం లేకుండా పోయింది. గోవింద రాజ సత్రాల వద్ద తొక్కిసలాట ఘటనలో పలువురు గాయపడిన తర్వాతనే సర్వ దర్శనానికి అనుమతి ఇచ్చారు. పులి పేరుతో కాలినడకన అలిపిరి మార్గాన వెళ్ళే భక్తులకు టోకెన్స్ అపేసారు. ఇక లడ్డూ రేట్లు పెంచి, క్వాలీటి తగ్గించారు.అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరుమలలో జరిగిన తొక్కిసలాట ఘటనను వైసీపీ ఆయుధంగా మలుచుకోవాలని చూసింది. లడ్డూ కౌంటర్ లో షార్ట్యూ సర్క్యూట్ వల్ల ప్రమాదం అన్నది మాములు వ్యవహారం. దానిపై కూడా వైసీపీ హడావుడి చేసింది. గతంలో వైసీపీ హయాంలోనే లడ్డూ కౌంటర్ల లో సిస్టమ్స్ అపరేషన్ ప్రారంభమైంది. అందుకు సంబంధించి అప్పట్లో పనిచేసిన అధికారులు ఇప్పుడు ఉన్నారు. అయితే వీటిన్నంటి విషయంలో కూటమి నేతలు మౌనంగా మాట్లాడకుండా ఉన్నారు. జిల్లాలో 13మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంఎల్ సిలు, కార్పొరేషన్ చైర్మన్లు, మరో వైపు ముగ్గురు పార్లమెంటు అధ్యక్షులు, అధికార ప్రతినిధులు ఉన్నారు.ఇంతమంది ఉన్నప్పటికీ వై ఎవ్వరు కనీసం నోరు తెరవడం లేదు.. మాట్లాడితే తిరుపతి జనసేన ఇన్ చార్జ్ కిరణ్ రాయల్ తప్ప మిగతా వారెవ్వరూ వైసీపీ విమర్శలకు కౌంటర్లు ఇవ్వడం లేదు. అయితే వైసీపీ నేతలు మాత్రం ప్రతి రోజు ఏదో ఒక హడావుడి చేస్తూ అటు కూటమి ప్రభుత్వం, ఇటు టీటీడీ బోర్డుపై ధ్వజమెత్తుతూనే ఉన్నారు. తమ మీడియాతో పాటు అనుబంధ మీడియా, ఇతర గ్రూపులలో పెద్ద ఎత్తున సోషియల్ మీడియాలో కొండపై పాపాలు జరిగిపోతున్నాయని విమర్శలు గుప్పిస్తున్నారు.వైసీపీ విమర్శలు చేస్తున్నా కూటమి నాయకులు పట్టుపట్టనట్లు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. తిరుపతి టీడీపీ నేతలు అయితే తమకు పదవులు లేవు.. కనీసం గుర్తింపు కూడా లేనప్పుడు ఎందుకు మాట్లాడాలి అంటున్నారంట. ఎమ్మెల్యేలు కూడా ఎవరూ నోరు విప్పడం లేదు. సీనియర్ నేత అమర్‌నాథ్ రెడ్డి సైతం మౌనంగానే ఉంటున్నారు. విపక్షం విమర్శలకు కౌంటర్లు ఇవ్వాల్సిన కూటమి నేతలంతా మనకెందుకులే అన్నట్లు వ్యవహరిస్తుండటం మిత్రపక్షాల కేడర్‌కు మింగుడుపడటం లేదంట. ఇది ఇలాగే కొనసాగితే కార్యకర్తలలో అత్మవిశ్వాసం సన్నగిల్లుతుందని ముఖ్యంగా తిరుపతి లాంటి కీలకమైన చోట పార్టీ కి దిక్కూ దివాణం లేకుండా పోతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది.

# ట్రంప్ ఈవెంట్‌లో స్పెషల్ అట్రాక్షన్‌గా నీతా..



రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేశ్ అంబానీ.. ఆసియాలోనే అత్యంత ధనవంతుడు. ఆ సంపన్నుడి సతీమణి నీతా అంబానీ ఆ రేంజ్‌కు తగ్గట్లే ఉంటుంది. ఎక్కడా ఆమె వైభవం తగ్గదు. రిచ్‌నెస్‌కు కేరాఫ్ అడ్రెస్ ఆమె. ఈవెంట్లకు తగ్గట్టు కట్టూబొట్టుతో ఆకట్టుకుంటుంటుంది. బాలీవుడ్ సినీ సెలబ్రిటీలకు తీసిపోని రీతిలో ఫ్యాషన్‌ను ప్రదర్శిస్తుంటారు. పూజా, వివాహాది కార్యక్రమాలకు సంప్రదాయ చీరకట్టులో దర్శనమిచ్చే నీతా.. బిజినెస్ ఈవెంట్లలో అందుకు తగ్గట్టు దుస్తులను ధరిస్తుంటారు. ఇంకా చెప్పాలంటే ఎక్కువశాతం నీతా భారతీయ సంప్రదాయం ఉట్టిపడేలా తనకు ఎంతో ఇష్టమైన చీర కట్టునే ఎంచుకుంటారు. తాజాగా మొన్న జరిగిన అమెరికా అధ్యక్షుడి ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమంలో కూడా నీతా భారతీయ సంప్రదాయమైన చీరకట్టునే ఎంచుకుని మరోసారి తన ఫ్యాషన్ సెన్స్‌ను ప్రదర్శించారు. ట్రంప్ ఇనాగరేషన్‌కు ముందు జరిగిన ప్రైవేట్ రిసెప్షన్‌లో కాంచీపురం సిల్క్ శారీ ధరించి ఆకట్టుకున్నారు. పింక్, గ్రీన్ బోర్డర్‌తో కూడిన నలుపు రంగు పట్టుచీరలో మెరిసిపోయారు. ఈ చీరను తమిళనాడులోని దేవాలయాల శిల్ప కళను ప్రతిబింబించేలా తీర్చిదిద్దారు. ఈ శారీకి ప్రముఖ డిజైనర్ మనీశ్ మల్హోత్ర డిజైన్ చేసిన మోడ్రన్ బ్లౌజ్‌ను ధరించారు. ఇక చీరతోపాటు ఆమె ధరించిన పచ్చల హారం మరింత ఆకర్షణీయంగా కనిపించింది. ఈ నగలకు సుమారు 200 ఏళ్ల నాటి చరిత్ర ఉందట. ప్యారెట్ షేప్‌లో ఉన్న పెండెంట్‌ను ఈ హారానికి జత చేశారు. ఇక ట్రంప్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక విందులో కూడా నీతా డిజైనర్ శారీలో మెరిసిపోయారు. ఏస్ డిజైనర్ తరుణ్ తహిలియాని డిజైన్ చేసిన కశ్మీరీ ఫ్యాబ్రిక్ చీరను ధరించి ఎంతో అందంగా కనిపించారు. ఈ చీరను దాదాపు 1,900 గంటలపాటు శ్రమించి రూపొందించిందిగా తెలిసింది. ఈ చీరకు తగ్గట్టు నీతా ధరించిన బ్లౌజ్ మరింత ఆకర్షణీయంగా ఉంది. మోడ్రన్ టేపర్డ్ కాలర్డ్ బ్లౌజ్‌కు నెక్‌లైన్ వద్ద చంకీ డైమండ్ బ్రూచ్‌తో ఎంతో అందంగా తీర్చిదిద్దారు. చీర కంటే ఈ బ్లౌజే చాలా హైలెట్‌గా ఉంది. ఇక చీరకు తగ్గట్టుగానే చెవిపోగులు, రింగ్, బ్యాంగిల్ ధరించింది నీతా. సింపుల్ హెయిర్‌స్టైల్, మేకప్‌తో 60 ఏళ్ల నీతా.. చాలా యంగ్‌గా కనిపించారు. నీతా లుక్ ఈవెంట్‌కు హాజరైన ప్రతి ఒక్కరినీ ఎంతగానో ఆకర్షించింది. ట్రంప్ ఈవెంట్‌లో నీతా అంబానీ హైలెట్‌గా నిలిచారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఆ ఫొటోలను చూసిన నెటిజన్లు నీతా ఫ్యాషన్ సెన్స్ గురించే మాట్లాడుకుంటున్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

## డీఎస్పీ ఏ. సంపత్ రావు, జిల్లా రవాణా శాఖ అధికారి సంధాని

జయశంకర్ భూపాలపల్లి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 22 : రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని భూపాలపల్లి డీఎస్పీ ఏ. సంపత్ రావు, జిల్లా రవాణా శాఖ అధికారి మహమ్మద్ సంధానీ అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొనీ జిల్లా పోలీసు, రవాణా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కాటారం రోడ్డులోని హనుమాన్ టెంపుల్ నుంచి అంబేత్కర్ సెంటర్ వరకు విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి, మానవహారం పాటించారు. ఈ సందర్భంగా భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు మాట్లాడుతూ దేశంలో రోడ్డు ప్రమాదాల వల్ల ఏటా లక్ష యాభై వేలకు పైగా మరణాలు సంభవిస్తున్నాయని, తగిన జాగ్రత్తలతో రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గించాలని, మర్డర్ కేసుల




కంటే రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి సంఖ్య ఎక్కువగా ఉందని అన్నారు. వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు. కాబట్టి వాహనం నడిపేట ప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జిల్లా రవాణా అధికారి మహమ్మద్ సంధానీ మాట్లాడుతూ ప్రాణాల కంటే ముఖ్యమయినది ఏది లేదని, రోడ్డు ప్రయాణం చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తప్పక పాటించాలని,మద్యం తాగి వాహనం నడపవద్దని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతివేగం అనర్థదాయకమని అన్నారు. ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంధాని ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ట్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్, ఎస్ ఐ లు సుధాకర్, శ్రీనివాస్, శ్రీలత, ఏ ఎం వీ ఐ సుందర్ లాల్, శ్రీనివాస్, శిక్షణ ఎస్ ఐ గీత, నెహ్రూ యువ కేంద్ర ప్రతినిధులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# రూ 24.45 కోట్ల వ్యయంతో కాజీపేట రైల్వే స్టేషన్ అభివృద్ధి

## అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద పునరాభివృద్ధి

సికింద్రాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 22 : భారతీయ రైల్వేలో ప్రయాణీకులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించాలనే దృక్పథంతో భారీ స్థాయిలో రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి పనులు చేపట్టడం ద్వారా గొప్ప పరివర్తన దిశగా పురోగమిస్తుంది. " అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్" (ఏ.బి.ఎస్.ఎస్.) కింద, తెలంగాణ వ్యాప్తంగా 40 రైల్వే స్టేషన్లను రూ. 2,737 కోట్ల అంచనా వ్యయంతో, ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలను అందించడానికి మరియు వాటిని ప్రాంతీయ జనాభాకు వృద్ధి కేంద్రాలుగా మార్చడానికి పునరాభివృద్ధిచేయబడుతున్నాయి. గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు ఆగస్టు 2023 మరియు ఫిబ్రవరి, 2024లో తెలంగాణ రాష్ట్రంలో స్టేషన్ల పునరాభివృద్ధికి శంకుస్థాపన చేయడంతో ఈ పథకానికి మరింత ప్రోత్సాహం లభించింది. ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా పెద్ద ఎత్తున చేపట్టిన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పనులను ఈ జాబితాలో చేర్చారు. వాటితో పాటుగా జంట నగరాల ప్రాంతంలో ఇప్పటికే ఉన్న ఇతర రైలు టెర్మినళ్లలో రద్దీని తగ్గించడానికి చర్లపల్లి స్టేషన్ సకల సౌకర్యాలతో అభివృద్ధి చేయబడింది మరియు నగర ప్రజల సౌకర్యార్థం ప్రత్యామ్నాయ టెర్మినల్గా అవతరించింది. రైల్వే మంత్రిత్వ శాఖ రైల్వే స్టేషన్లను ఆధునీకరించడం, దీర్ఘకాలిక దృష్టితో నిరంతర ప్రాతిపదికన అభివృద్ధిని చేయడం లక్ష్యంగా పెట్టుకుని అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ విధానాన్ని రూపొందించింది. ఈ ఆలోచన ఎప్పటికప్పుడు పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా మరియు రైల్వే స్టేషన్ల ప్రోత్సాహాన్ని పెంచే మాస్టర్ ప్లాన్ ప్రకారం వివిధ కీలక అంశాల అమలుపై ఆధారపడింది.

# మహాకుంభమేళాలో పూసలమ్ముకునే అమ్మాయికి బాలీవుడ్ బంపరాఫర్!





మహాకుంభమేళాలో ఒక యువతి సంచలనంగా మారింది. ఇప్పుడు ఎక్కడ చూసినా ఆమె గురించే మాట్లాడుకుంటున్నారు.. సోషల్‌మీడియాలోనూ ఆమెపైనే చర్చలు.. అలా అని ఆమె ఏదో సెలబ్రెటీయో.. ధనవంతుల బిడ్డనో కాదు.. అందాల అప్సరస అంతకంటే కాదు.. చూడ్డానికి ఛామనఛాయ రంగులో ఉండే అత్యంత సాధారణ అమ్మాయి. పూసల దండలు అమ్ముకుని పొట్టబోసుకోవడమే ఆమె వృత్తి. అయినప్పటికీ ఆమె మహాకుంభమేళాలో స్పెషల్ అట్రాక్షన్‌గా మారింది. ఇందుకు కారణం కాటుక దిద్దిన అందమైన తేనే కళ్ళు.. అమాయకమైన చూపులు.. అవే ఇప్పుడు ఆమెను సోషల్‌మీడియా క్వీన్‌ను చేసింది. అంతేకాదు ఆ క్రేజ్‌నే ఇప్పుడు ఆమెకు బాలీవుడ్ నుంచి సినిమా ఆఫర్‌ను కూడా తీసుకొచ్చింది. మహాకుంభమేళాలో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచిన ఆ అమ్మాయి పేరు మోనాలిసా భోస్లే. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన వీరి కుటుంబం తరాలుగా పూసల దండలు అమ్ముకుని జీవనం సాగిస్తోంది. తల్లిదండ్రులకు సాయంగా మోనాలిసా కూడా చిన్నతనం నుంచే పూసల దండలు అమ్ముతున్నది. ఈ క్రమంలోనే మహాకుంభమేళా సందర్భంగా పూసల దండలు అమ్ముకోవడానికి ప్రయాగ్‌రాజ్‌కు వచ్చింది. అక్కడే మోనాలిసా అమాయకపు మొహం, కాటుక దిద్దిన తేనె కాళ్లు చూసి కొంతమందికి ముచ్చటేసింది. దీంతో ఆమె ఫొటోలు, వీడియోలు తీసి సోషల్‌మీడియాలో పోస్టు చేయడంతో ఆమె గురించి అందరికీ తెలిసింది. ఆ ఫొటోలు చూసిన వారు కూడా మోనాలిసా అందానికి ఫిదా అయ్యారు. మోనాలిసాతో సెల్ఫీలు దిగేందుకు, ఆమెను ఫొటోలు, వీడియోలు తీసేందుకు ఫొటోగ్రాఫర్లు, వ్లాగర్లు ఎగబడుతు న్నారు. ఆమె అందాన్ని పొగిడేస్తూ నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తు న్నారు. ఇలా మొత్తమ్మీద మోనాలిసా ఇప్పుడు సెన్సేషన్‌గా మారడంతో బాలీవుడ్ నుంచి కూడా ఆఫర్ వచ్చినట్లు తెలుస్తోంది. డైరెక్టర్ సనోజ్ మిశ్రాతన సినిమాలోమోనాలిసాకు ఛాన్స్‌ఆఫర్ ఇచ్చినట్లు సమాచా రం. మోనాలిసా రూపం, ఆమె అమాయకత్వాన్ని చూసి ఫిదా అయ్యానని సనోజ్ మిశ్రా తెలిపారు. డైరీ ఆఫ్ మణిపూర్ చిత్రంలో ఆమెకు ఛాన్స్ ఇవ్వాలని అనుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ సినిమా కోసం ఇలాంటి అమ్మాయినే వెతుకుతున్నానని.. తన సినిమాలో రైతు కూతురి పాత్రలో నటించేందుకు మోనాలిసా సరిగ్గా సెట్ అవుతుం దని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తొందరలోనే ప్రయాగ్ రాజ్‌కు వెళ్లి మోనాలిసాను కలుస్తానని చెప్పారు. ఆమెకు యాక్టింగ్ నేర్పించి మరి తన సినిమాలోకి తీసుకుంటానని స్పష్టం చేశారు.

# రెండోరోజూ కొనసాగుతున్న ఐటీ సోదాలు

హైదరాబాద్‌లో రెండో రోజూ ఐటీ అధికారుల సోదాలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే నిర్మాత, తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు నివాసాలు, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఆఫీసుతోపాటు మైత్రీ మూవీ మేకర్స్, మ్యాంగో మీడియా సంస్థల్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారని తెలిసిందే. తాజాగా పుష్ప 2 డైరెక్టర్ సుకుమార్ ఇంటితోపాటు ఆఫీసులో కూడా తనిఖీలు చేపట్టారు. పుష్ప 2 సినిమాకు సుకుమార్ తీసుకున్న రెమ్యునరేషన్, ఆదాయ వనరులు తదితర డాక్యుమెంట్లను పరిశీలించారు. పుష్ప 2కు సుకుమార్ తీసుకున్న రెమ్యునరేషన్.. ఇందుకు సంబంధించిన ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లింపులపై ఆరా తీసినట్టు తెలుస్తోంది. ఐటీ అధికారులు ఇప్పటికే మంగళవారం ఉదయం నుంచే హైదరాబాద్‌లోని 8 చోట్ల ఏకకాలంలో 55 బృందాలు దాడులు చేపట్టారు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, కొండాపూర్, గచ్చిబౌలి సహా పలు ప్రాంతాల్లో తనిఖీలు కొనసాగుతున్నాయి. ఐటీ అధికారులు శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ , మైత్రీ మూవీ మేకర్స్, మ్యాంగో మీడియా సంస్థలు ఆయా సినిమాలకు పెట్టిన పెట్టుబడులు, ఆదాయాలపై ఆరాతీసినట్టు తెలుస్తోంది. ఇప్పటికే సినిమాలకు పెట్టుబడులు.. వచ్చిన ఆదాయం ఇతర విషయాలపై దిల్ రాజును ప్రశ్నించగా.. తాను విజయ్‌తో తెరకెక్కించిన వారిసు (వారసుడు) సినిమా రూ.120 కోట్లు మాత్రమే వసూళ్లు చేసిందని దిల్ రాజు ఐటీ అధికారులకు చెప్పినట్టు తెలుస్తోంది. అంతేకాదు విజయ్‌కు రూ.40 కోట్లు రెమ్యునరేషన్ ఇచ్చాం. ఈ సినిమాకు వచ్చిన నష్టాలను పూడ్చేందుకు డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లకు రూ.60 కోట్ల నష్టపరిహారం చెల్లించామని చెప్పినట్టు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే.

# వీరధీరసూరన్‌లో విక్రమ్ బిజీబిజీ




కోలీవుడ్ స్టార్ యాక్టర్ చియాన్ విక్రమ్ బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. ఈ స్టార్ హీరో నటిస్తున్న చిత్రాల్లో ఒకటి వీరధీరసూరన్. ఛియాన్ 62 ప్రాజెక్టుగా తెరకెక్కుతున్న ఈ మూవీకి చిత్త (చిన్నా) ఫేం ఎస్‌యూ అరుణ్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. బుధవారం సాయంత్రం 6 గంటలకు ఎక్జయిటింగ్ అప్‌డేట్ అందించబోతున్నారంటూ యాక్టర్ కమ్ ప్రొడ్యూసర్ రియా ఓ సెల్ఫీ వీడియో షేర్ చేసింది. అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న విడుదల తేదీయే అయి ఉంటుందని అంతా చర్చించుకుంటుండగా.. దీనిపై మరికొన్ని గంటల్లోనే క్లారిటీ రానుంది. క్యూట్ క్యూట్‌గా సాగుతున్న రియా సెల్ఫీ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఇప్పటికే లాంచ్ చేసిన వీరధీరసూరన్ టైటిల్ టీజర్ పక్కా యాక్షన్ ప్యాక్‌డ్ కమర్షియల్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు తెలియజేస్తుంది. ఈ చిత్రాన్ని ఏపీలో శ్రీలక్ష్మి మూవీస్, తెలంగాణలో ఎన్‌వీఆర్ బ్యానర్లు విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ మూవీలో కోలీవుడ్ భామ దుషారా విజయన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ ఎస్‌జే సూర్య, పాపులర్ మలయాళ నటుడు సూరజ్ వెంజరమూడు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# పోక్సో కేసులో నటుడు పరారీ

పోక్సో కేసులో పరారీలో ఉన్న మలయాళ నటుడు కేఆర్ జయచంద్రన్‌పై కేరళ పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. నాలుగేళ్ల బాలికపై అత్యాచారం చేశారంటూ ఆయనపై ఆరోపణలున్నాయి. గతేడాది కోజికోడ్‌లోని కసాబా పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆయనపై కేసు నమోదైంది. బాధితురాలి తల్లి ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. లైంగిక దాడి, పోక్సో చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద ఆయనపై అభియోగాలను మోపారు. ఈ కేసులో అరెస్టు చేయకుండా జయచంద్రన్ హైకోర్టును ఆశ్రయించారు. ఆయనకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది. అంతకు ముందు కోజికోడ్ సెషన్స్ కోర్టు సైతం బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించింది. ఈ క్రమంలో జయచంద్రన్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని బాధితురాలి బంధువులు కోజికోడ్ నగర పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దాంతో ఆయన పరారయ్యారు. ఈ క్రమంలోనే పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. ఆయన గురించి సమాచారం తెలిస్తే కోజికోడ్‌లోని కసబా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.




# ప్రియాంక చోప్రా పై క్లారిటీ ఇచ్చిన ఉపాసన



హీరోయిన్ ప్రియాంక చోప్రా ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్నారు. ఆమె ఇటీవలే అమెరికా నుంచి ఈ నగరానికి వచ్చారు. చాలామంది ప్రియాంక, రాజమౌళి-మహేష్ బాబు సినిమా షూటింగ్ కోసం హైదరాబాద్ వచ్చిందనే నమ్మకంతో ఉన్నారు. అయితే తాజాగా ప్రియాంక చిలుకూరు బాలాజీ ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్శనకు సంబంధించిన ఫొటోలని ఆమె సోషల్ మీడియాలో షేర్ చేస్తూ, రామ్ చరణ్ సతీమణి ఉపాసనకు థ్యాంక్స్ చెప్పారు.రాజమౌళి-మహేష్ బాబు కాంబోతో తెరకెక్కనున్న సినిమాలో అంచనాలు చాలా ఉన్నాయని, రూ. 1000 కోట్ల బడ్జెట్‌తో ఈ సినిమా హాలీవుడ్ స్థాయిలో ఉంటుందని టాక్ ఉంది. ఈ సినిమాలో క్యాస్టింగ్ కూడా అంతే రేంజ్‌లో ఉ ండవచ్చని భావిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించి బాలీవుడ్ నుంచి హాలీవుడ్‌కు వలస వెళ్లిన ప్రియాంక చోప్రాను హైదరాబాద్‌కి తీసుకురావడానికి కూడా రూమర్స్ వచ్చాయి.ప్రియాంక చోప్రా ఇటీవల చిలుకూరు బాలాజీ ఆలయాన్ని సందర్శించారు. ఆలయంలో ప్రార్థనలు చేసి, కొత్త ప్రయాణం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్శనకు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ, "బాలాజీ ఆశీస్సులతో కొత్త ప్రయాణం మొదలవుతుంది" అని ఆమె పోస్ట్ చేశారు. చివరగా, రామ్ చరణ్ సతీమణి ఉపాసనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఇదే సమయంలో, ఉపాసన తన స్పందనలో, "మీ కొత్త సినిమా సూపర్ సక్సెస్ కావాలి. ఆ వెంకటేశ్వరుడి ఆశీస్సులు మీకు ఎప్పుడూ ఉండాలి" అని పేర్కొన్నారు. ఈ కామెంట్‌తో, ప్రియాంక చోప్రా, రాజమౌళి-మహేష్ బాబు సినిమా కోసం హైదరాబాద్ వచ్చినట్లు స్పష్టత వచ్చింది. దీంతో, ప్రియాంక చోప్రా %యూవీదీ%29 కోసం వచ్చినట్లు ఫ్యాన్స్ కూడా మద్దతు ప్రకటించారు.ఈ ప్రాజెక్టు కోసం ప్రియాంక తినే ప్రయాణం అని చెప్పిన ప్రియాంక, ఉపాసన కూడా ఈ సినిమా సక్సెస్ కావాలని ఆశిస్తూ కామెంట్ చేయడంతో, పలు వార్తలు నిజమైనట్లే అనిపిస్తున్నాయి.మరియు, ప్రియాంక చోప్రా, రామ్ చరణ్‌తో 2013లో "జంజీర్" రీమేక్‌లో నటించారు.

# ఓటీటీ వల్లనే సినిమాలు ప్లాప్ అవుతున్నాయి : అక్షయ్‌కుమార్



బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ ఓటీటీలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. థియేటర్‌లో వచ్చే సినిమాలు ఓటీటీ (ఓవర్ ది టాప్)ల వలనే ఫ్లాప్ అవుతున్నాయని తెలిపాడు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'స్కై ఫోర్స్'. ఈ సినిమాతో వీర్ పహరియా బాలీవుడ్‌లో ఎంట్రీ ఇస్తుండగా.. సందీప్ కెవ్లానీ, అభిషేక్ కపూర్ సంయుక్తంగా దర్శకత్వం వహించారు. ఈ సినిమాను రిపబ్లిక్ డే కానుకగా జనవరి 24న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు మేకర్స్. భారత దేశ మొదటి వైమానిక దాడి ఆధారంగా ఈ సినిమా రూపొందగా.. ఇందులో సారా అలీ ఖాన్, నిమ్రత్ కౌర్ కీలక పాత్రలు పోషించారు. జియో స్టూడియోస్, మడాక్ ఫిల్మ్స్ బ్యానర్‌లపై దినేశ్ విజన్ ఈ సినిమాను నిర్మించాడు. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా.. ఇండియన్ సినిమా ప్రస్తుతం ఎందుకు ఇంత గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోంది?.. ఎందుకు సక్సెస్ రేట్ ఎందుకు ఇంత తక్కువగా ఉందని మీడియా అక్షయ్‌ని ప్రశ్నించగా.. అక్షయ్ సమాధానమిస్తూ.. ఓటీటీల వలనే సినిమాలు థియేటర్‌లో ఆడకుండా ఫ్లాప్ అవుతున్నాయని వెల్లడించాడు. నేను ఈ మధ్య కొంతమందిని కలిసినప్పుడు వారితో సినిమాల గురించి మాట్లాడాను. అయితే వారు సినిమాలు థియేటర్‌లో కాకుండా ఓటీటీలో చూస్తున్నాం అని చెబుతున్నారు. ఒక సినిమా బాక్సాఫీస్ దగ్గర రన్ అవ్వకుండా ఫ్లాప్ అవ్వడానికి ఇదే ముఖ్య కారణం. కరోనా వేవ్ తర్వాత కూడా ఓటీటీలకు అలవాటైన ప్రేక్షకులు ఇప్పుడు థియేటర్‌కి రావడం క్రమంగా తగ్గించారు. ఈ మధ్య ఈ అలవాటు బాగా పెరిగింది అని తెలిపాడు. ప్రేక్షకులు కూడా ఈ మధ్య సెలక్టివ్‌గా సినిమాలు చూస్తున్నారు. వారికి సినిమా నచ్చితేనే థియేటర్‌కి వెళుతున్నారు. లేకుంటే అదే సినిమాను ఓటీటీలో వచ్చే వరకు వెయిట్ చేసి చూస్తున్నారు అంటూ అక్షయ్ చెప్పుకోచ్చాడు.

# వీల్‌చైర్‌పై రష్మిక

నేషనల్ క్రష్ రష్మిక మందన్నకి ఇటీవలే ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. రెండు వారాల క్రితం జిమ్‌లో ఎక్సర్‌సైజ్ చేస్తుండగా.. కాలికి గాయం అయింది. అప్పటి నుంచి రష్మిక ఇంట్లోనే ఉంటూ రెస్ట్ తీసుకుంటున్నారు. తాజాగా రష్మిక వీల్‌ఛైర్‌పై దర్శనమిచ్చారు. కాలికి కట్టుతో హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు వచ్చిన రష్మిక.. కారు దిగగానే వీల్‌ఛైర్‌లో కూర్చుని వెళ్లారు. ఆ సమయంలో ముఖం కనిపించకుండా మాస్క్ పెట్టుకుని, తలకు క్యాప్‌తో దర్శనమిచ్చారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. వీడియో చూసిన నెటిజన్లు రష్మిక త్వరగా కోలుకోవాలంటూ కామెంట్స్ చేస్తున్నారు.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.